

JOY
LOVE
REACHING THE
LOST
WITH THE GOSPEL
నేనిచ్చు నీళ్ళు త్రాగు వానికెన్నడును దప్పిగొనదు; నేను వానికిచ్చు నీళ్ళు నిత్యజీవమునకై
వానిలో ఊరెడి నీటిబుగ్గగా ఉండును -యేసు
డిసెంబర్ - 09
ఆధ్యాత్మిక మాసపత్రిక

## విషయసూచిక


| | | |
|---|---|---|
| నా కుటుంబము... | ఛీఫ్ ఎడిటర్ | 3 |
| క్రీస్తుయేసు సేవ- | బిషప్ గొంది థియోదర్ మార్కు,నంద్యాల | 4 |
| ప్రజాపతిబలియాగం | రెవ.జె.లాజరస్, జమ్మలమడుగు | 6 |
| దేవుడు తీసికెళ్ళిన.... | శ్రీమతి బి. విమలారెడ్డి, హైదరాబాద్ | 8 |
| అమృతధార | డా॥ కె. దేవిడ్‌లివింగ్‌స్టన్, మార్కాపురం | 10 |
| సాక్ష్యము | ఆచార్య రాయసం రాధాకృష్ణ మూర్తి ,హైదరాబాదు | 12 |
| డిసెంబర్ నెల ప్రశ్న | పంతగాని గ్రేషియస్, ఏలూరు | 15 |
| విశ్వాసంలో మరో మెట్టు | కొడవటికంటి | 16 |
| వేద వేదాంగాలలో క్రీస్తు | శ్రీమతి పి.వి.దేవకరుణమ్మ,చీమకుర్తి | 18 |
| మదర్‌తెరేసా | శ్రీ యడవల్లి ప్రసాదరావు, వరంగల్ | 20 |
| దేవుడు చేసిన మేలులు | సి.హెచ్. మనోవ, పులివెందుల | 22 |
| ఆదాము - యేసుక్రీస్తు | శ్రీమతి నిర్మల మాత్యూస్, ఒంగోలు | 24 |
| యేసు కథ | కొడవటికంటి | 25 |
| ప్రయాణంలో ఓ మజిలీ | హన్నాకృప డెస్క్ | 26 |
| సంజీవనాథ స్వామి.... | శ్రీమతి నలంద సాల్మన్‌రాజు,హైదరాబాదు | 27 |
| న్యూస్ | హన్నాకృప డెస్క్ | 29 |



**కొడవటికంటి సామ్యేల్ రాజేంద్ర**

చీఫ్ ఎడిటర్, హన్నాకృప

పోస్ట్‌బాక్స్ - 51, డోర్ నెం.54-1-23(ఎ)

కృపాదానంవీధి, క్లాపేట, ఒంగోలు-523 001

9866716506


**సంవత్సర కానుక : రూ.150/-**

**ప్రియపాఠకులారా మీరు పంపే కానుక 500/- మించినప్పుడే ఆన్‌లైన్‌లో వేయండి.**


# HANNA KRUPA®

**Christian Devotional Monthly Magazine**

**సంపుటి : 9** **సంచిక : 6**


ప్రభువగు యెహోవాయే నాకు బలము


Editor :
**Rev. Nathaniel R. Kodavatikanti,** B.Th.,M.A.,M.Phil
Cell : 9908822365

Hon. Editor :
**Rev. K. Vijaya Chandra**
Pastor, Hannahkrupa Memorial Church
Bangalore

Hon. Advisor :
**Yadavalli Prasada Rao**
Pay & Accounts Officer, Warangal

Patrons :
**Dr. Y.S. Purushotham Reddy**
Superintendent, Sri Rajareddy Hospital
Pulivendula

**Bishop.Rev. Dr. M.S. Santhavardhan**
Director, Good News Messengers, Guntur

**Dr. Pikkili Hussenaiah**
Sri Parvathi Nursing Home, Besthavaripeta


ఆన్‌లైన్ అకౌంట్ నెం. : **10957294362**
బ్రాంచి నెం. : **0890** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అకౌంట్ హోల్డర్ : కె. సామ్యేల్ రాజేంద్ర, కృపాదానంవీధి, క్లాపేట, ఒంగోలు సెల్ : 9866716506

సంపాదకీయం



# నా కుటుంబము

బాలుడు నడువవలసిన త్రోవను వానికి నేర్పుము వాడు పెద్దవాడైనప్పుడు దానినుండి తొలగిపోడు.

మానవ జీవితమంతా "అనుకరణ"యే. చూసి నేర్చుకొంటాడు, విని నేర్చుకొంటాడు, నేర్చుకోవాలని ఆలోచనతో నేర్చుకోడు. కాని మానవుని శరీరము మనస్సు దేవుడు తయారు చేసినప్పుడు ఈ దాతువులు మానవునిలో దేవుని వలన అతనిలో ఉంచబడినవి. మనిషి పుట్టినప్పటి నుండి ఊహఅందని వయస్సు నుండి ఈ ప్రక్రియ ప్రారంభమవుతున్నది. చుట్టుప్రక్కల వాతావరణమునకు శరీరమెలా అలవడుతున్నదో– మనస్సు అలా అలవడు చున్నది.

ఈ లోకములోనికి దేవుని చేత పంపబడిన ప్రతి మానవుని భాద్యత కుటుంబము మీదనే ఉన్నది. శిశువు శరీరానికి పోషణనిచ్చే భాద్యత తల్లికి ఎలా ఉందో – శిశువై ఉన్నప్పుడే అతని వ్యక్తిత్వాన్ని సరయిన పద్ధతిలో పెంచే బాధ్యత తల్లిమీద ఉన్నది.

అసలు పిండమై తల్లి కడుపులో ఉన్నప్పుడే మానవుడు గ్రహించి నేర్చుకొంటాడు అని ఓ పురాణగాధ (అభిమన్యుడు). ఆ కథ నిజమా? కాదా? అనే విషయం అప్రస్తుతం. కాని గర్భములోని శిశువు శారీరకస్థితి వలె అతని మానసిక స్థితి కూడా అలానే మెదడును బట్టి ప్రభావితము అవుతుంది.

పిల్లవాడు తినవలసిన పద్ధతికాని మాట్లాడవలసిన పద్ధతికాని ఎవరూ అతనికి నేర్పించరు. పుట్టిన ప్రదేశమును బట్టికాక పెరిగిన కుటుంబమును బట్టి అతని భాష ఉంటుంది. దానితోపాటు – కలహముగల కుటుంబములో పెరిగిన బాలుడు కలహప్రియుడు. మనం బాలునికి నడువవలసిన త్రోవను వానికి నేర్పించము. అలా 'నేర్పించుము' అని పరిశుద్ధ గ్రంధము అంటే మాటలతో నేర్పించమని అర్థముకాదు నీ చేతలతో నేర్పించుము అని అర్థము.

తల్లిదండ్రుల సంభాషణ బాలుడు నిద్రలేచినప్పటి నుండి నిద్రపోయేవరకు ఏ విధంగా ఉంటుందో – కుటుంబములో ప్రవేశించిన మొదటి బిడ్డ నేర్చుకుంటాడు. రెండవబిడ్డ కుటుంబములో ప్రవేశించిన తర్వాత తల్లి – తండ్రి – తనకంటే ముందుపుట్టిన అన్న – అక్క – వీరందరి మాటతీరునుబట్టి రెండవబిడ్డ నేర్చుకుంటాడు. అంటే బాలుడు నడువవలసిన మార్గమును మనం వానికి మాటలలోకాక చేతలలో మనకు తెలియకుండానే నేర్పుతున్నాము.

బిడ్డలు మంచిగా నేర్చుకోవాలని వాళ్ళదగ్గర మాత్రం మనం మంచిగా ఉన్నట్లు 'యాక్షన్' చేసినా అది వారి హృదయంలోనికి ఎక్కదు. కాని క్రొత్తకుటుంబము ఏర్పరచుకొనిన దంపతులు – తమ భవిష్యత్ కొరకు ఇల్లు కట్టుకొనే ఆలోచన ఆయింటి అలంకరణ కోసమయిన ఆలోచనల కొరకు ఎంత తపిస్తారో – బిడ్డల జీవితాలు మానసికముగా ఆరోగ్యంగా, అందంగా ఉండాలని – తమ కుటుంబజీవితంలో బిడ్డల కొరకైన 'మాదిరి' తామే ఏర్పాటు చేసికోవాలి.

మన చుట్టూ మన కుటుంబమువలె – ఎన్నో కుటుంబాలు ఉన్నవి. ప్రశాంతంగా పండుకొని ఒక్కొక్క కుటుంబము అందున్న వారి సంతానము గురించి ఆలోచించండి. తల్లిదండ్రులు ఎలాగున్నారో – వారి బిడ్డలు అలాగే ఉన్నారు.

నాకు తెలిసినంతవరకు సిగరెట్టు త్రాగే తండ్రి – మత్తుపదార్థాలు తీసికొనే తండ్రి యొక్క మగసంతానమంతా అలానే తయారయ్యారు. ఇరుగు పొరుగు వారితో తగువు లాడేతల్లి ఉన్నవారి కుమార్తెలు అలానే తయారయ్యారు. అయితే మన కుటుంబములోని పిల్లలు?

ముప్పయి సంవత్సరాల క్రితం సమాజప్రయోజన కరమైన 'సుడిగుండాలు' అనే సినిమా తీయబడింది. తన కుమారుని హత్యచేసిన ఇద్దరు యవ్వనస్తుల పక్షమున జడ్జి అయినప్పటికి – లాయరుగా మారి ముద్దాయిలు హంతకులుగా మారటానికి మొదట వారి తల్లిదండ్రులు తర్వాత సమాజము హేతువులయ్యారని నిరూపిస్తాడు.

**(సశేషం)**

సాక్ష్యము

# క్రీస్తు యేసు సేవలో నా అనుభవాలు



బిషప్. గొంది థియోడర్ మార్కు, నంద్యాల

**7. పెద్దయ్యా ఈ గాడిదలు ఎక్కడికి?**

పరమటూరు అను గ్రామము నంద్యాలకు ఉత్తరాన సుమారు 30 కిలోమీటర్ల దూరములోయుంది. మేము ఆ దినాల్లో అనగా 1946-1950 వరకు కాకనూరు అను ఒక గ్రామంలో సేవచేయుచుంటిమి. కాకనూరు నంద్యాలకు సుమారు 10 కి.మీ. దూరములో యుంది. పరమటూరువారు ప్రతి శనివారం నంద్యాల సంతకు వెళ్ళి సరుకులు కొనేవారు. పరమటూరిలో క్రైస్తవ సంఘమున్నది. వారు అప్పుడప్పుడు నంద్యాలకు వెళ్ళుతూ కాకనూరిలో మా ఇంటికి వచ్చి కొంత బడలిక తీర్చుకొని నీళ్ళు త్రాగివెళ్ళేవారు. ఒక శనివారం సంఘపెద్ద రెండు గాడిదెలమీద రెండు మూటలు వేసికొని మా యింటికి వచ్చి వరండాలో కూర్చుండి బాబూ కొంచెము నీళ్ళు ఇవ్వండి అన్నారు. నేను నీళ్ళు ఇస్తూ పెద్దయ్యా ఈ గాడిదలు ఎక్కడికి? ఈ మూటలు ఏమిటి అని అడిగిన్నాను. బాబూ ఎక్కడికి లేదు ఇక్కడికే మీ యొద్దకే - ఈ మూటలు ఒకటి వడ్లమూట, ఒకటి జొన్నలమూట అవి మీకే అన్నాడు. నాకు ఆశ్చర్యమయింది. ఆ మూటల సంగతి నాకు ఏమీ తెలియదు. అందువలన పెద్దయ్యా నాకెందుకు, ఎవరు పంపినారుఅని అడిగినాను.

బాబూ ! మీకు జీతాలు రాలేదట అందువల్ల మా సంఘము వారంతా తలా ఒక పడి వడ్లు, ఒక పడి జొన్నలు పంపినారు. బాబూ తీసుకొనండి అన్నప్పుడు నా కంట నీరు వచ్చింది. దేవుడెంత గొప్పవాడు నిజంగా ఆయన ఆశ్చర్యకరుడు. మాకు అప్పటికి జీతములు రాక నాల్గు నెలలయింది. నంద్యాల సి.యస్.ఐ ఆర్య సోందూ మాటను వ్యతిరేకించి వారు పంపిన బిషప్‌ను ఒప్పుకొనక యుండినందువల్ల సోందు వారు ద్రవ్యము పంపలేదు. సి.యస్.ఐ. లో చేరినందువల్ల యస్.పి.జి. వారు మాకు ద్రవ్య సహాయం పంపలేదు. అందువల్ల సి.యస్.ఐ.లో చేరిన గురువులు చాల కష్టపడుతూ ఉండిరి, గాని మా కష్టపరిస్థితి సంఘములకు తెలుపలేదు, గాని మా సేవలు యధావిధిగా జరుపుచుంటిమి. గాని దేవుడు మమ్మును విడువలేదు. ఆ మూటలు ఇంటిలో వేసిన తరువాత పెద్దయ్యా ఈరెండు రూపాయలు గాడిదల బాడుగకు తీసుకో అంటే వద్దు బాబూ మా వారు గాడిదలకు నాకు కూలి ఇచ్చినారు. బాబూ మంచి బంగారు తీగె వడ్లు, బాగా భోంచేయండి. బాబూ నేను పోయివస్తానని చెప్పి పోయెను.

**8. నా మనస్సాక్షి ప్రకారము చేస్తాను.**

"ఆయన మనకు టీచరు కాదు ఆయన మన ఆఫీసు గుమస్తా. ఆయన హాజరు తీయుటకు వచ్చినప్పుడు ఎందుకు నిలుచుకోవాలి రేపు అందరూ కూర్చుండి యుండండి ఆయన మనకు ఏమి గొప్పకాదు." అని నేను చదువుచున్న సెకండరీగ్రేడు స్కూలు విద్యార్థులందరు ఒక్కమాట మీద కట్టుబడి ఎవ్వరేకాని నిలువబడకూడదని అందరిని ఒక్కొక్కరు అడుగుచుండిరి. ఆ సంవత్సరము మా బ్యాచి విద్యార్థులలో నేనే అందరికన్న చిన్నవాడను. నన్ను అడిగినపుడు నేను నా మనస్సాక్షి ప్రకారము చేస్తానన్నాను. మరుసటి దినము ఉదయమున మా ఆఫీసు గుమస్తా హాజరుపట్టి చేతపట్టుకొని మా తరగతిలో ప్రవేశింపగానే అందరూ అట్లే కూర్చుండి యుండిరి కాని నేను నిలుచుంటిని. అది గుమస్తాగారు చూచి స్టాండాప్ అని రెండు మూడుసార్లు గట్టిగా అరువగా అందరు ఒకరి తర్వాత ఒకరు లేచిరి. హాజరు వేసి ఈ సంగతి మా హెడ్‌మాస్టర్ గారికి తెలిపిరి. వారు తమిలనాడువారు. వారు వచ్చి "ఒరే అప్పా మీరు కూడ ఉపాధ్యాయులు అవుతారు. మీవలె మీ పిల్లలు బిహేవ్ చేస్తే హౌవ్‌డూయు ఫీల్ అయినా ఇది మొదటి తప్పు కాబట్టి ఐయామ్ గూయింగ్ టూ ఫైన్ ఈచ్‌వన్ రూపి ఎక్సెప్ట్ జి.టి.మార్క్. ఈ లాంటి తప్పుచేస్తే ఐ విల్ హ్యావ్‌టు డీల్ మోర్ సివిరియల్ అని చెప్పి వెళ్ళిపోయారు. అప్పటినుండి అందరూ నా మీద కొన్నాళ్ళు కొంచెము కోపంగా యుండిరి.

**9. బాబూగారూ కంట్రోల్ బియ్యం తెచ్చుకొన్నారా?**

1939వ సంవత్సరములో ప్రారంభమైన రెండవ

ప్రపంచయుద్ధము 1945వ సంవత్సరానికి ముగిసిపోయింది. గాని యుద్ధానంతరము సామాన్యజనులు తిండికి, బట్టలకు మలమల మగ్గిపోయారు. డబ్బులిచ్చినా గింజలు దొరకడము లేదు. అందువల్ల బీదలకొరకు అక్కడక్కడ కొన్ని కంట్రోల్ అంగళ్లు గవర్నమెంటువారు ఏర్పాటు చేసి రేషన్‌కార్డులు యిచ్చి గింజలు వారమున కొక్కసారి అమ్ముచుండిరి.

1947వ సంవత్సరమున సి.యన్.ఐ.కి యస్.పి.జి. వారికి ఆస్తిపాస్తుల మీద తగాదాలు వచ్చి చాల విచారకరమైన విపరీతమైన పరిస్థితులు సంఘములలోను గురువులు అయ్యవార్లలోను ఏర్పడినవి. సంఘాల్లో భేదాలు ఏర్పడి ఒకే ఆలయములో రెండు వేరు వేరు ఆరాధనలు జరుగుచుండినవి. సి.ఎస్.ఐ. అనగా దక్షిణ ఇండియా ఐక్య సంఘములో పరిచర్య చేస్తామని మాట ఇచ్చిన చాలా మంది తిరిగి వెనుకకు పోయిరి. అట్టి పరిస్థితిలో సి.యస్.ఐ. లో నున్న గురువులకు జీతములు లేవు. సంఘములో చాలమట్టుకు యస్.పి.జి.లో వుండినారు. ఆ దినాల్లో మేమెట్లు జీవించినామో ఇప్పుడు ఆలోచిస్తే మాకే తెలియుకున్నది. అప్పుడు నేను కాకనూరులో యుంటిని.ఏమయినా సరే మాట యిచ్చినాము వెనక్కు తిరిగిపోరాదని మేము కొంతమంది గురువులము నిలిచిపోయినాము. అప్పుడు సి.యస్.ఐ.వారు సి.యస్.ఐ. సినడ్ కౌన్సిలు వారు ఆస్తిపాస్తులు పాఠశాలల మేనేజిమెంటు యస్.పి.జి.వారికి యియ్యకపోతే ద్రవ్యసహాయము, జీతములు పంపుటకు వీలులేదన్నారు.

సి.యస్.ఐ. బిషపు తండ్రిగారికి కీర్తిశేషులైన బిషపు బన్యన్ జోసప్ తండ్రిగారిని మాకును సి.యస్.ఐ. అయ్యవార్లకు జీతములు లేవు. అట్టి పరిస్థితిలో యున్నాము. ఆ దినం కాకనూరు ప్రజలందరు రేషన్ గింజలు కొనేటందుకు బండిమీద ఆత్మకూరు పోతూయుండిరి. నేను ఇంటి కిటికీ గుండా అందరిని చూస్తూయుంటిని. ఇంటిలో గింజలు లేవు చేతిలో పైసలు లేవు. గాని మనసులో ఆందోళనగాని, విచారమేగాని లేదు. అప్పుడు ఆ దారిన వెళ్ళుచున్న ఒక సభికుడు నన్నుచూచి స్తోత్రం బాబు అని చెప్పి నాతో మాటలాడుటకు ఆరంభించెను. అతడు ఒక చిన్న కాంట్రాక్టరు. ఎప్పుడు జోబిలో డబ్బు ఉంటుంది. మనసులో ఒక వంక డబ్బు అడుగుదునా అని అంటుంది. ఇంకొక వంక వద్దు అంటున్నది. ఇంతలో ఆ వ్యక్తి బాబూ రేషన్ తెచ్చుకొన్నారా అని అడిగెను. ఇంకా లేదన్నాను. డబ్బు కావాలా అని అడిగినాడు కావాలి అని అనలేదు. వద్దు అనలేదు గాని ఒకక్షణం మౌనంగా యుండి పరవాలేదులే అన్నాను. ఇంతలో తానే జేబిలో నుండి కొంత డబ్బు తీసికొని నాచేతిలో యుంచి రేషన్ తెచ్చుకొండి బాబూ అని చెప్పి వెళ్ళిపోయినాడు. ఆ డబ్బు రెండు వారములు రేషన్‌కు సరిపోయింది. దేవునికి స్తోత్రం. దేవుడు తనను నమ్ముకున్న బిడ్డలను విడువడు కదా !

**10. బాబుగారూ అక్కడికి వెళ్లవద్దు వెనక్కి వెళ్లండి.**

ఆ దినం సుమారు ఉదయం పది గంటలయి ఉండవచ్చు ఖమ్మం ప్రాంతములో రఘునాథపాలెం అను గ్రామంనుండి వేపకుంట అను గ్రామం వెళ్ళుచుంటిని. కాలినడకనే వెళ్ళుచుండగా మధ్యదారిలో ఒక వ్యక్తి నాకు ఎదురుపడి అయ్యా బాబు ఎక్కడికి వెళ్ళుచున్నారండీ అని అడిగినాడు. వేపకుంట వెళ్లుతున్నానయ్యా అని ఉత్తరమిచ్చినాను. అప్పుడాయన బాబూ అక్కడికి వెళ్ళవద్దు వెనక్కువెళ్ళండి అని అన్నాడు. ఏంబాబు ఎందుకు వెనక్కువెళ్ళాలి అంటే మీకు తెలియదా కలరా వచ్చి దినానికి ఆరు ఏడు మంది చస్తున్నారు. ఎవ్వరూ అక్కడికి వెళ్ళలేదు నేను కూడ వెనక్కుపోతున్నాను. రండి పోదాము అన్నాడు. నేను అక్కడే ఆగిపోయాను. ఏం చేయాలి- ఐనా ఇప్పుడే మనము ఆదరించవలసిన సమయం అని తలంచుకొని అయ్యా మీరు వెళ్ళండి, మా వారు ఎట్లున్నారో చూచి వస్తానని వేపకుంటకు మధ్యాహ్నం చేరుకున్నాను. సంఘస్తులందరూ చాల సంతోషించి ఆదరణ పొందినారు.

క్రైస్తవ పాలెము ఊరికి వెలుపట యున్నది పాలెముకు నలుదిక్కుల కర్రతో తయారు చేసిన సిలువను పాతి ప్రతిరాత్రి భజనపాటలు పాడుచు పాలెము చుట్టు తిరుగుచుంటిరి. సాయంకాలము ఆరాధనకు అందరు వచ్చిరి. వారిని ధైర్యపరచి నీళ్ళు పొంగించి చల్లారపెట్టుకొని త్రాగాలి అనియు వేడిఅన్నము తినవలెననియు, ఈగలు రాకుండ పరిసరములు శుభ్రంగా యుంచాలని హెచ్చరించితిని.

**(సశేషం)**

సీరియల్

8

# ప్రజాపతి బలియాగం

రెవ. జె. లాజరస్ , జమ్మలమడుగు

8. ధర్మశాస్త్రమును నెరవేర్చుటకే నేను వచ్చియున్నాను. మత్తయి 5:17:

9. దేవుని ప్రేమను వెల్లడి చేయుటకే నేను వచ్చియున్నాను 1యోహా 4:10:

10. గ్రుడ్డి వారికి చూపును (కలుగునని) ప్రకటించుటకు నేను వచ్చియున్నాను. లూకా 4:18: (శరీర సంబంధమైన, ఆత్మ సంబధమైన చూపు)

11. నశించు వారిని వెదికి రక్షించుటకు యేసు ఈలోకమునకు వచ్చియున్నాడు. లూకా 19:10:

**వేదము సమస్త ధర్మశాస్త్రములకు మూలము అని జనులు ఒత్తి పలుకుదురు.**

**శ్లోకం:- "లిహ్వ్యా గోప్తారాం**
**మమక్వా దదిత**
**కుర్యంతి**
**హవ్యాయాన**
**పర్యతాసీన్"**

**భావము :-** అవతరించుబోవువాడు కన్యక గర్భము నందు పశువులశాలలో జన్మించును. అనగా జన్మించువాడు అవతార పురుషుడు గనుకనే ''అవతరించబోవు వాడు'' అని సామవేదము సాక్షమిచ్చుచున్నది.

**"వాక్కు ఆత్మయైయున్న దేవదేవుని నరావతారము"**

బైబిలు నూతన నిబంధన - యేసుక్రీస్తు జనన విధమెట్లననగా ఆయన తల్లియైన మరియ యోసేపునకు ప్రధానము చేయబడిన తరువాత వారేకము కాకమునుపు ఆమె "పరిశుద్ధాత్మ" వలన గర్భవతిగా నుండెను. ఆమె భర్తయైన యోసేపు నీతిమంతుడైయుండి ఆమెను అవమానపరచనొల్లక రహస్యముగా ఆమెను విడనాడ ఉద్దేశించెను. అతడు ఈ సంగతులను గూర్చి ఆలోచించు కొనుచుండగా "ఇదిగో ప్రభువు దూత" స్వప్నమందు అతనికి ప్రత్యక్షమై దావీదు కుమారుడవైన యేసేపు నీ భార్యయైన మరియను చేర్చుకొనుటకు భయపడకుము ఆమె గర్భము ధరించినది "పరిశుద్ధాత్మ" వలన కలిగినది. ఆమెయొక కుమారుని కనును, **తన ప్రజలను వారి పాపములనుండి ఆయనే రక్షించును.** కనుక ఆయనకు **"యేసు"** అను పేరు పెట్టుదువు అనెను. ఇదిగో కన్యక గర్భవతియై కుమారుని కనును. ఆయనకు "ఇమ్మానుయేలు" అనుపేరు పెట్టుదురు అని దేవుడు తన ప్రవక్త ద్వారా పలికిన మాట నెరవేరునట్లు ఇదంతయును జరిగెను. యేసు- రక్షకుడు. ఇమ్మానుయేలు "దేవుడు మనకు తోడు అని అర్థము" **మత్తయి 1:18-25వ.**

**బాప్తీస్మమిచ్చు యోహాను-** ఈయన క్రీస్తుకు 6నెలలు ముందుగా ప్రధాన యాజకుడైన జకర్య భార్యయైన ఎలీసబెతునకు జన్మించెను. వీరికి వృద్ధాప్య మందు జన్మించెను. యేసు రాకడను గూర్చియు ఆయన రాజ్యమును గూర్చియు, ఆయన త్రోవలను, సరాళము చేయుటయు అనేకులను ఆయన రాజ్య కర్తలనుగా సిద్ధపరుచు నిమిత్తము. దేవుడు ఈ యోహానును రాయబారినిగా పంపియున్నాడు. లూకా 1:2 సర్వలోకమునకు మొదటి ప్రజాసంఖ్య వ్రాయుటకు కైసరు ఐగుప్తు (చక్రవర్తి) వలన ఆజ్ఞ ఆయెను. యోసేపు దావీదు వంశములోను గోత్రములోను పుట్టినవాడు కనుక తనకు భార్యగా ప్రధానము చేయబడి గర్భవతియై యుండిన మరియతో కూడా ఆసంఖ్యలో వ్రాయుబడుటకు గలిలయలోని నజరేతు నుండి యూదయలోని బెత్లేహేమన బడిన దావీదు ఊరికి వెళ్లెను. వారక్కడ ఉన్నప్పుడు ఆమె ప్రసవ దినములు నిండెను. గనుక తన తొలిచూలు కుమారుని కని పొత్తిగుడ్డలతో చుట్టి సత్రములో వారికి స్థలము లేనందున "పశువుల తొట్టిలో" పరుండ పెట్టెను. లూకా 2:7. మీరు మన ప్రభువైన యేసుక్రీస్తు కృపను ఎరుగుదురు కదా? ఆయన ధనవంతుడైయుండియు మీరు తన దారిద్ర్యము వలన ధనవంతులు కావలెనని మీ నిమిత్తము దరిద్రుడాయెను. 11 కొరింథి 8:9. (దరిద్రనారాయణ). ఇంకొకచోట ఇలా అంటున్నాడు. ఆకాశపక్షులకు గూళ్ళును, నక్కనలకు బొరియలును ఉన్నవి కాని మనుష్యకుమారునికి తలవాల్చుటకైనను స్థలము లేదు

(దేవ వరుడు).

**పొలములో మందకాచుకొనుచున్న గొల్లలకు దేవదూత ద్వారా శుభవార్త**

ఆదూత భయపడుకుడి - ఇదిగో ప్రజలకందరికిని కలుగబోవు మహా సంతోషకరమైన సువార్తమానము నేను మీకు తెలియజేయుచున్నాను. దావీదు పట్టణమందు "నేడురక్షకుడు" మీకొరకు పుట్టియున్నాడు. ఈయన ప్రభువైనక్రీస్తు (అభిషిక్తుడు) దానికిదే మీకానవాలు, ఒక శిశువు పొత్తిగుడ్డలతో చుట్టబడి యొక తొట్టిలో పండుకొనియుండుట మీరు చూచెదరని వారితో చెప్పెను. వెంటనే పరలోక సైన్యసమూహము ఆ దూతతో కూడనుండి సర్వోన్నతమైన స్థలములలో దేవునికి మహిమయు ఆయనకిష్టులైన మనుష్యులకు భూమి మీద సమాధానమును కలుగును గాక అని దేవునికి స్తోత్రము చేయుచుండెను. లూకా 2:10-14. **''ఓం శ్రీశ్రీ కన్యసుతాయనమః''** ఓదేవా నీవు కన్యగర్భమున జన్మించినందులకు నిన్నున్నుతించుచున్నాము. **"ఓంశ్రీ బ్రహ్మపు త్రాయనమః"** అర్థము- ఓదేవానిన్ను నీవు దేవుని కుమారునిగా ఈలోకములో బయలుపరుచు కొన్నందుకు నిన్ను స్తుతించుచున్నాము.**''ఓంశ్రీ ఉమానార్థాయనమః"** అనగా- ఓదేవా నీవు పరిశుద్ధాత్మ వలన జన్మించినందులకు నిన్ను స్తుతించుచున్నాము.

**జ్ఞానులకు శుభవార్త.**

కాబట్టి రాజు- క్రీస్తు ఎక్కడ పుట్టునని ప్రధాన యాజకులను, ప్రజలలో నుండు శాస్త్రులను అందరిని సమకూర్చి అడిగెను. అందుకు వారు- యూదయ బేత్లెహేములోనే ఏలయనగా యూదయ దేశపు బేత్లెహేమా నీవు యూదా ప్రధానులలో ఎంతమాత్రమును అల్పమైన దానవుకావు. ఇశ్రాయేలను నాప్రజలను పరిపాలించు అధిపతి నీలోనుండి వచ్చును. (ఇది ఆసియా ఖండములో నున్నది). అని ప్రవక్త ద్వారా వ్రాయబడి యున్నదనిరి. ఇదిగో తూర్పుదేశమున వారు చూచిన నక్షత్రము ఆశిశువు ఉండిన చోటికి మీదుగావచ్చి నిలుచువరకు ముందుగా నడిచెను. వారు ఆ నక్షత్రమును చూచి అత్యానందభరితులై ఇంటిలోనికి వచ్చి తల్లియైన మరియను ఆశిశువును చూచి సాగిలపడి ఆయనను పూజించి తమ పెట్టెలు విప్పి బంగారమును, సాంబ్రాణిని, బోళమును కానుకలుగా సమర్పించిరి. ఆయన రాజు ,దేవుడు, పరిశుద్ధుడు. మత్తయి2 :4.

**భారత ఆదిపర్వం 49 శ్లో॥**

**ఆత్మాత్మ నైజని తహః**

పుత్ర ఇత్యుచ్చుతే బుదైహి॥ అనగా ఆత్మవల్ల జన్మించిన ఆత్మ కుమారుడని పిలువబడెను.

**"ఓంశ్రీ చంద్రనారాయ నమః"** - ఓదేవా ఏమీలేని వాడుగా దరిద్రతను వస్త్రముగా ధరించుకొని బయలు పర్చుకొన్నందుకు నిన్ను స్తుతించుచున్నాను.

**"ఓంశ్రీశ్రీ కన్యసూతాయ నమః"** - నీవు కన్య గర్భమున జన్మించినందులకు నిన్ను స్తుతించుచున్నాను.

**యేసుప్రభువునకు నామకరణం చేయుట**

ఆశిశువునకు సున్నతి చేయవలసిన 8వ దినము వచ్చినప్పుడు గర్భమందాయన పడకమునుపు దేవదూతచేత పెట్టబడిన "యేసు" అను పేరు ఆయనకు పెట్టిరి. లూకా2:21

**''వాక్యరూపాయుతే నమః''** ఆవాక్యము శరీరధారియై కృపాసత్య సంపూర్ణుడుగా మనమధ్య నివశించెను. తండ్రి వలన కలిగిన అద్వితీయ కుమారుని మహిమవలె మనము ఆయన మహిమను కనుగొంటిమి. యోహ 1:14.

**బాప్తీస్మమిచ్చు యోహానుచే యేసు బాప్తీస్మము పొందుట**

యేసు బాప్తీస్మము పొందుటకు యోహాను నొద్దకు వచ్చెను. యోహాను యేసును నివారింపచూచెను. యేసు ఇప్పటికి కానిమ్ము! నీతి యావత్తు ఇలాగు నెరవేర్చుటకు మనకు తగియున్నదని అతనికి ఉత్తరమిచ్చెను. కనుక అతడలాగు చేసెను. యేసు బాప్తీస్మము పొందిన వెంటనే నీళ్ళలో నుండి ఒడ్డునకు వచ్చెను. ఇదిగో ఆకాశము తెరవబడెను, దేవుని ఆత్మ పావురము వలె దిగి తన మీదికి వచ్చుట చూచెను మరియు ఇదిగో ఈయన నాప్రియ కుమారుడు. ఈయనయందు నేనానందించుచున్నానని యొక శబ్దము ఆకాశము నుండి వచ్చెను.

**(సశేషం)**

సాక్ష్యము

# దేవుడు తీసికెళ్ళిన మా అన్న

**శ్రీమతి బి. విమలారెడ్డి, హైదరాబాదు**

సెప్టంబరు 2వ. తారీఖున మనఆంధ్ర రాష్ట్రంలోని అత్యంత ప్రియమైన వ్యక్తిని మనము పోగొట్టుకొన్నాము కాని ఆయన దేవునికి అత్యంత ప్రియమైనవాడు. కాబట్టి ఆయనను మన పరమదేవుడు తన మహిమలోకంలోకి స్వయంగా వచ్చి తోడ్కొని వెళ్ళాడు. అంత ఖచ్చితంగా ఎలా చెప్పగలుగుతున్నాను అనుకుంటున్నానా! నేను ఆయన స్వంత చెల్లిని కాబట్టి, ఆ సమయంలో జరిగిన కొన్ని సంఘటనలు మీతో పంచుకోవాలనుకుంటున్నా.

2వ. తారీఖు మధ్యాహ్నము 12.30గంటలకు సి.యం. గారింట్లో మామూలుగా బుధవారం రోజు జరిగే ప్రార్ధన ముగించుకొని ఇంటికివచ్చాను. వెంటనే మా అబ్బాయివచ్చి టీ.వి.లో మామ ప్రయాణిస్తున్న హెలికాప్టర్ జాడ తెలియడము లేదని చెప్పుచున్నారని చెప్పినప్పుడు నేను సీరియస్‌గా తీసుకోలేదు. కాసేపు దేవునికి స్తుతులు చెప్దాంలే, ఎక్కడున్నా సురక్షితంగా దేవుడు కాపాడుతాడులే అనే ఆలోచనతో దేవుని వేయినామాల పుస్తకము చదువుకుంటూ దేవుని స్తుతించడము మొదలు పెట్టా. ఏ కష్టమొచ్చినా ఈ విధంగా చేయడము మా అలవాటు. ఆ తర్వాత సి.యం. గారింటికి ఫోన్ చేస్తే వదిన కూడా ఆ పనే చేస్తుందని తెలిసింది. కాని అప్పటికే అన్న ప్రభువునందు నిద్రించారనే సంగతి మాకు తెలియదు. ప్రార్ధించడము, స్తుతించడము పూర్తిఅయ్యాక సి.యం. గారింటికి బయలుదేరాను కలిసి ప్రార్ధించుకుందామనే ఉద్దేశంతో నేను అక్కడికి 2 గంటల ప్రాంతంలో చేరాను. అప్పటినుండి 3వతేది మధ్యాహ్నం వరకు ప్రార్ధనా గదిలో ప్రార్ధిస్తూనే ఉన్నాము. టీ.వీ.లు చూడలేదు గాని! దేవుని వైపు చూస్తూ ఉన్నాము. ఏదైనా అద్భుతము జరుగుతుందేమోనని, చివరిక్షణం వరకూ దేవునితో ప్రార్ధనలో పోరాడాము. యేసుప్రభువు లాజరును లేపినట్లు, అన్నను మృతులో నుండి లేపమని గోజాడాము కాని దేవుని చిత్తము కాలేదు. **యోహాను 11:25,26.** ప్రకారము "అందుకు యేసు – పునరుత్థానమును, జీవమును నేనే; నాయందు విశ్వాసముంచు వాడు చనిపోయినను బ్రతుకును; బ్రదికి నా యందు విశ్వాసముంచు ప్రతివాడును ఎన్నటికి చనిపోడు" ఈ వాక్యము ద్వారా మేము ఆదరణ పొందుకున్నాము.

మన ప్రభువు "ఆదరణ కర్త" అనే విషయాన్ని మేమంతా రుచిచూచి తెలుసుకొన్నాము. దేవుడు తన గొప్ప ప్రేమచేత మాకు ఆదరణ కలుగజేయుటకై కొన్ని అద్భుత కార్యాలను మాకు చూపాడు. ఆ సంగతులను మీకు తెలియజేయాల్సిన అవసరము ఎంతైన ఉంది. ఎందుకంటే మనము "దేవుని స్తుతించుట మంచిది" అనియు "ఆయన చేసిన మేళ్ళను మరువకుము" అనియు దావీదు రాజు చెప్పియున్నాడు.

2వ తేది సాయంత్రము మేము ప్రార్ధనలో ఉన్నప్పుడు మా వదిన విజయలక్ష్మి గారికి ప్రభువు ఒక దర్శనము చూపాడు. ఆ దర్శనములో ఆమె యేసుప్రభువు అన్నతోపాటు నడిచిరావడము చూసింది. ప్రభువు తన భర్తను తనకు అప్పగించడానికి వస్తున్నాడని అనుకొంది. కాని తీసికెళ్ళడానికి వస్తున్నాడని అప్పుడు గ్రహించలేదు.

ఆ తర్వాత 4వ తేదిన ఆయన భూస్థాపన కార్యక్రమమంతా దేవుని మహిమార్ధమై జరిగింది. దేవుని మహిమ పరచినవారిని దేవుడు మహిమ పరుస్తాడు. అనే వాక్యప్రకారము దేవుడు అన్నను మరణంలో కూడా మహిమ పరచాడు. ఏ గొప్ప దేశనాయకునికి కూడా జరగనంత గొప్పగా ఆ కార్యక్రమము జరిగింది. లక్షలాదిప్రజలు కాలినడకన ఇడుపులపాయ తోటకు రావడము చూసి మేము విభ్రాంతినొందాము. గొప్ప రోదనలు, తోపులాటల మధ్య భూస్థాపితము చేయబడ్డాడు. ప్రపంచవ్యాప్తంగా 28 దేశాల టీ,వీ. వాళ్ళు వచ్చి ఆ

కార్యక్రమాన్ని వారి వారి దేశాల్లో ప్రసారము చేశారు. ఈ కార్యక్రమము పూర్తి అయిన గంటకు ఆ ప్రాంతంలో మాత్రమే 5నిమిషాలపాటు పెద్ద వర్షము కురిసి, ఆకాశంలో ఒక ధనస్సు వెలసింది. "నావాగ్దాన పుత్రుడు ఇతడు" అని దేవుడు మనకు చెప్పినట్లుగా ఆ ధనస్సు వచ్చింది. ఆ రోజు రాత్రి 11గంటల సమయంలో అన్ని మొబైల్ ఫోన్‌లలో యస్సెమెస్ వచ్చాయి. "ఒకసారి ఆకాశంలో జరుగుతున్న అద్భుతము చూడండి" అని మా చేతుల్లో ఫోన్‌లు లేక మేము చూడలేక పోయాము కాని తర్వాత రోజు అందరూచెప్పిన సంగతులను బట్టి తెలిసికొన్న విషయమేమంటే ఆ రోజు ఆకాశం చల్లగా ఉంది. నిండు పౌర్ణమి చంద్రుని చుట్టూ, ఒక పెద్దప్రకాశమైన వెలుగు, ఆ వెలుగులో ఒక నక్షత్రము కనబడింది. **దానియేలు 12:4లో** చెప్పబడిన ప్రకారము "నీతి మార్గము ననుసరించి నడిచికొనునట్లు ఎవరు అనేకులను త్రిప్పుదురో వారు నక్షత్రమువలె నిరంతరమున ప్రకాశించెదరు" అనే ఆ నక్షత్రముగా వెలసినాడనే విషయము తెలిసికొని ఆదరణ పొందాము. ఈ గొప్ప అద్భుతాల ద్వారా అన్న దేవునికి అత్యంత ప్రియమైనవాడిగా తన శాశ్వత గృహానికి వెళ్ళిపోయాడని తెలిసింది. **లూకా 1:23.**లో వ్రాయబడిన ప్రకారము "అతడు సేవచేయు దినములు సంపూర్ణ మైనప్పుడు తన ఇంటికి వెళ్ళెను".

భూస్థాపిత కార్యక్రమము అయిన మరుసటి రోజు మా వదిన అన్న సమాధి దగ్గరకు వెళ్ళి ఏడుస్తుండగా అన్న స్వరము పరిశుద్ధాత్మ దేవుని స్వరముతో కలిసి "నేను నీతో ఉన్నాను, నేను నీతో ఉన్నాను ధైర్యముగా ఉండు" అనే మాటలు పదేపదే వినబడడము ద్వారా వదినకు ఆదరణ దొరికింది. ఆ మాటలు అన్న ఎప్పుడూ వదిన ఆందోళన చెందినపుడు అనే మాటలు కాబట్టి, ఆ మాటలు అన్నే అంటున్నాడనే భావనతో ఆమె ఆదరించబడింది.

నేను మారుమనస్సు పొంది ప్రభువు మార్గములో నడవడము మొదలుపెట్టాక, ఈ మార్గములోని శాంతి, సమాధానము, సంతోషము, అనుభవించాను. ఇప్పుడు మా కుటుంబమంతా ఆయనను ఆదరణకర్తగా గుర్తించి, ఆదరణ పొందుకుంటున్నాము. లక్షలాది ప్రజల ప్రేమనుపొందిన అన్న ఎందుకిలా అకాల మరణము చెందారు. అనే ప్రశ్న అందరి మనస్సుల్లో వచ్చింది. చాలామంది దైవజనులు మాకు ఎన్నో ఆదరణ వాక్యాలు బైబిలునుండి మాకు అందజేశారు. **అపొస్తలు 1:7.** ప్రకారము "కాలములను సమయములను తండ్రి తన స్వాధీనమందుంచు కొనియున్నాడు; వాటిని తెలిసికొనుట మీపని కాదు". ప్రతిపని ఆయనప్రణాళిక ప్రకారమే జరుగుతుంది. మనము చేయవలసినది. ఆయన వాక్యము ద్వారా ఆదరణపొందుట మాత్రమే. **సామెతలు 14:32.లో** మరణకాలమందు నీతిమంతునికి ఆశ్రయము కలదు అని వాక్యము చెపుతుంది.

ఏర్పాటు చేయబడిన ప్రజలకు దేవుడు ఏర్పాటు చేసిన స్థలమే పరలోకము. "దేవుడు దేనికి శిల్పియు నిర్మాణకుడునై యున్నాడో పునాదులుగల ఆ పట్టణముకు ఆయన వెళ్ళిపోయాడన్న సత్యము తెలిశాక మేమంతా ఎంతో ఆదరణ పొందాము"

ఒక పాస్టరుగారు చెప్పిన మాటలు నాకెంతో నచ్చాయి. మనము దేవుని చిత్తానుసారంగా ఒక్కొక్క మంచిపని చేసినప్పుడు మన శాశ్వత గృహనిర్మాణానికి అవి బంగారు ఇటుకలుగా వాడబడుతాయి. మన వై.యస్. ఆర్. గారు చాలా మంచి పనులు చేసి, ఎక్కువ ఇటుకలు పోగుచేసి కొన్నాడు. కాబట్టి ఆయన గృహ నిర్మాణము తొందరగా పూర్తి అయింది. కాబట్టి, తన నూతన గృహ ప్రవేశానికి వెళ్ళిపోయాడు అని చెప్పినప్పుడు చాలా గర్వంగా ఫీల్ అయ్యాము.

ఇలాంటి జీవితాలు మనమంతా జీవిద్దామని మనము కూడా తీర్మానము చేసుకుందామా ! దేవుని మహిమార్థము జీవిస్తూ, దేవునికి ఇష్టమైన బిడ్డలుగా, తయారవ్వాలని మనము ప్రార్థించుకొందాము. ఆమేన్ !

సీరియల్



# అమృతధార

(కొండెపోగు బి. డెవిడ్ లివింగ్‌స్టన్, మార్కాపురం)

అక్కడవున్న గొఱ్ఱె పిల్లయైన క్రీస్తు సింహాసనము వద్ద నుండి జీవజలముల నది అనే అమృతధార ప్రవహిస్తున్నది. ఈ అమృతధార ఆకాశాలపైన ఏర్పరచిన జలవలయమే ఆకాశము మీదున్న జలములు. ఇవి ప్రత్యేక జలాలు బ్రహ్మాండమంతటా నిండి ఉండేవి. అయితే ఆదికాండం 1:6లో చెప్పబడినట్టు జలముల మధ్య విశాలము కలుగజేసి మీది జలములను క్రింది జలములను వేరుపరచాడు దేవుడు! క్రింది జలములను భూమిపై ఒక్కచోట సమకూర్చాడు. ఆరిన నేలపై తన అపూర్వసృష్టిని కలుగజేశాడు. ఆదాము పాపం వల్ల సృష్టి శపించబడింది. భూమికి ఆ శాపం తగిలింది. బహుశా అప్పుడే భూమి మీదవుండే సముద్రజలాలు కూడా లవన స్వభావాన్ని సంతరించుకుని త్రాగడానికి పనికిరానివిగ మారిపోయి వుంటాయి. అదే శాపం ఏదేను నుండి ప్రవహించే అమూల్య నదుల్ని కూడా సాధారణీకరించింది. ఏదేను నుండి ప్రవహించిన ఈ నదుల వెంటే మానవ మనుగడ సంస్కృతి నాగరికతల వికసనం జరిగింది.

త్రాగడానికి, సేద్యానికి పనికివచ్చే నీటిని దేవుడు ఏలా పైకి తెస్తాడో బైబిల్‌లో చూడండి. "భూమిని బ్రద్దలు చేసి నదులను కలుగజేయుచున్నావు" హబక్కూకు 3:9. భూమినే కాదు ఆయన బండను బ్రద్దలు చేసి తన బిడ్డలైన ఇశ్రాయేలు ప్రజలకు నీటిని ఇచ్చాడు. క్రీస్తు అనే బండను మన కొరకు బ్రద్దలు చేసి అమృతధారను ప్రవహింపజేశాడు. ఈ ధార యొద్దకు సకల జనులు రావాలని దేవుడు ఆశిస్తున్నాడు. ఈ అమృతధార వద్ద మన ఆత్మదాహం తీరుతుంది. అందుకే ప్రభువులవారు ఇలా అన్నారు. "నేనిచ్చు నీళ్ళు త్రాగువాడెప్పుడును దప్పిగొనడు" యోహాను 4:14 "ఎవడైనను దప్పిగొనిన యెడల నాయొద్దకు వచ్చి దప్పి తీర్చుకొనవలెను" యోహాను 7:37.

**బైబిల్‌లో నదులు :**

బైబిల్‌లో అనేక నదులు పేర్కొనబడ్డాయి. అవన్ని రక్షకుడైన క్రీస్తుకు అయనలో మానవాళికి కలిగే విమోచనకు, సాదృశ్యంగా వున్నాయి. బైబిల్ దాదాపు 20 నదుల్ని గూర్చి,ప్రవాహాల్ని గూర్చి పేర్కొన్నది.

**అవి**

| | | |
|---|---|---|
| (1) | పీషోను | |
| (2) | గీహోను | |
| (3) | హిద్దెకెలు | |
| (4) | యూఫ్రటీసు | (ఆదికాండం 2:11-15) |
| (5) | అబానా | (11 రాజులు 5:12) |
| (6) | బెషోర్ | (1 సమూయేలు 30 :9) |
| (7) | అరోనను | (ద్వితి 2:39) |
| (8) | కెబారు | (యెహెజ్కేలు 1:1) |
| (9) | ఎష్కోలు | (సంఖ్యా 13:23) |
| (10) | కెరీతువాగు | (1 రాజులు 17:3) |
| (11) | యబ్బోకు ఏరు | (ద్వితీ 2:37) |
| (12) | యొర్దాను | (యెహోను 3:8) |
| (13) | కానా ఏరు | (యెహో 16:8) |
| (14) | కెద్రోను వాగు | (11 సమూ 15:23) |
| (15) | కీషోను | (న్యాయా 5:21) |
| (16) | నైలు | (ఆది 15: 18) |
| (17) | ఫర్పరు | (11 రాజులు 5:12) |
| (18) | ఊలయి | (దానియేలు 8:16) |
| (19) | గోజాను | (11 రాజులు 17:6) |
| (20) | జెరీదు ఏరు | (ద్వితీ 2:13) |

దైవ ప్రత్యక్షతలు, దర్శనాలు సాక్షాత్కారాలు పర్వతాల తర్వాత ఎక్కువగా నదీ తీరాల్లోనే జరిగినట్టు చూడగలం.

**ఉదా:** 1.ఊలయి నది ప్రక్కన దానియేలుకు దర్శనం. దానియేలు 8:3,16
2. కెబారు నది తీరాన యెహెజ్కేలుకు దర్శనం. యెహె1:1
3. హిద్దెకేలు నదితీరాన దర్శనం. దానియేలు 10:4
4.యొర్దాను నది ఒడ్డున అగ్నిరథము అగ్నిగుఱ్ఱాలు. 11రాజులు 2:7-14

5. యొర్దాను నది తీరాన తనను ప్రత్యపరచుకొనిన దేవుని గొఱ్ఱెపిల్ల అయిన క్రీస్తు.
6. 'మెరోము' నీళ్ళ వద్ద ఇశ్రాయేలు ప్రజల పక్షంగా విజయం కల్గించిన దేవుడు (యెహోషువా 11:7)
7. ప్రార్థనా స్థలంగా నది తీరం (అపొ 16:13)

నేడు క్రీస్తు అనే అమృతధార వద్దే మనకు దైవాసాక్షాత్కారం కలుగుతుంది. ఆయనే అమృతధార పుట్టుకస్థానం.ఆయనే జీవజలముల ఊట. అంతేకాదు సింహాసనాసీనుడైన ఆయన వద్దనుండి ప్రవహించే అమృతధార ఒకరోజు ఈ భూమిపై సాక్షాత్కరించబోతున్నది.

### బాప్తీస్మం-కొత్తజన్మ

దేవుడైన యెహోవా ఏదేను తోటను తడుపుటకు ఒక నదిని కలుగజేసినట్టు ఆదికాండం రెండవ అధ్యాయం 10వ వచనంలో ఉంది. అసలీ నది స్వరూప స్వభావాలేమిటి? ఈ నది ఎక్కడనుండి వచ్చింది. ఈ నది పుట్టడానికి ముందు నేల ఎలా తడిచేది. అనే విషయాలు తెలుసుకుందాము. ఆదికాండము 2వ అధ్యాయం అయిదు. ఆరు వచనాల ప్రకారం అపుడు వర్షంలేదు. జలధారలు లేవు. దేవుడు భూమి నుండి ఆవిరిని ఉబుకచేసి నేలను తడిపినట్టు చూస్తాం. ఇదొక వింత విధానం. ఆదికాండం 2:10 వచనం ప్రకారం దేవుడు నేలను (ఏదేను తోటను) తడిపేందుకు ఒక నదిని కలుగజేశాడు. ఈ నది ఏమైనా జీవజలముల నదా?! పరిశీలిద్దాం!

దేవుడు తన ఆరు రోజుల సృష్టి క్రమంలో మూడవరోజు అనేక వృక్షజాతులను కలుగజేశాడు. బైబిల్‌లో చాలా వృక్షాల పేర్లు ఉన్నాయి. ఉదా॥ అక్షోట, అంజూర, తాళ, దాడిమ, కర్పూర, జటామాంసి, పిచుల. జల్దరు ఖర్జూర, దేవదారు. మస్తకి, సరళ గొంజి, ఒలీవ, తమాల, కంబళి, పుత్రదాత,మేడి, బలురక్కసి- ఇలా ఎన్నో. అయితే ఏదేను తోటలో రెండు విశిష్ట వృక్షాలు ఉన్నట్టు చూడగలం. అవి జీవ వృక్షము, మంచిచెడ్డల తెలివినిచ్చే వృక్షము జీవవృక్షము ఒక విశిష్ట వృక్షజాతి. ఇది సంవత్సరమునకు పన్నెండు కాపులు అంటే నెలనెలా ఫలించే ఫలవృక్షం. ఈ వృక్షపు ఫలాలు ఎలా వుండెనో? వాటి, మాధుర్యం ఎట్లా ఉండేదో! అంతే కాదు జీవవృక్షపు ఆకులు కూడా అమూల్యమైనవే! వాటిలో స్వస్థపరిచే ఔషదీగుణం ఉంది. బైబిల్‌లో జీవవృక్షము గురించి వ్రాయబడిన ప్రతిచోట జీవజల నది గురించి వ్రాయబడి ఉండటం గమనార్హం. రైలు, రైలు పట్టాల్లా విడదీయరాని సంబంధం కల్గిన జంట జీవవృక్షము, జీవజలనది (యెహెజ్కేలు 47:12, ప్రక 22:2, సామె 10:11లో నోరు జీవపు ఊట సామె 15:4లో నోటిలోని నాలుక జీవవృక్షంగా వర్ణించబడ్డాయి)

జీవవృక్షం అక్షరాలా జీవజలనది ఒడ్డునే దర్శనమిచ్చేదే కాని ఏ కొండకోనల్లోనో మరి లోయల్లోనే పెరిగినట్టు బైబిల్‌లో ఎక్కడా పేర్కొన్న దాఖలా లేదు. అంచేత ఏదేను తోటలో జీవవృక్షం ఉండడాన్ని బట్టి ఏదేను తోటను తడుపుటకు దేవుడు ప్రవహింపజేసిన నది జీవజలనదే అనడానికి ఆధారం ఉంది. పరలోకంలో దేవుని సింహాసనం నుండి ప్రవహించే జీవజలనదిని (అమృధార) తన సృష్టికి మకుటాయమానమైన మనిషికి ఇవ్వడానికి దేవుడు ఏ మాత్రం సంకోచించి ఉండడు! జీవవృక్షాన్నే వారి మధ్య ఉంచిన దేవుడు జీవజలనది అనే అమృతధారను వారికి కానుకగా ప్రసాదించాడు. ఆ నది ఒడ్డున ఆదిదంపతులు ఆనందంగా జీవించాలని దేవుడు ఆశించాడు.

**(సశేషం)**




## ఎస్.యం.ఎస్. (వాయిస్/టెక్స్ట్) పరిచర్య

**ఎవరైనా ప్రతిరోజు దేవుని వాక్యము (టెక్స్ట్) ఉచితంగా పొందగోరినచో లేదా మీ ప్రియులకు పంపగోరినచో 9908822365 నెంబరును సంప్రదించగలరు.**

ప్రతిరోజు 'హన్నాకృప' పాఠకులకు, శ్రేయోభి లాషులకు, మిత్రులకు దేవుని వాక్యము SMS చేయుటకు సహకారము అందించుచున్న వారందరికి వందనములు. ఈ పరిచర్య ద్వారా ఎంతోమంది ఆత్మీయ మేలులు పొందుచున్నందుకు దేవునికి స్తోత్రములు



# ఆచార్య రాయసం రాధాకృష్ణ మూర్తి

గ్రామ బోధకులకు అడ్డదిడ్డ ప్రశ్నలు వేసి సతాయించే వాడిని. చిన్నప్పటి నుంచి క్రైస్తవులు ఊరిబయట వుండే వారనీ, వారు తప్ప యీ క్రైస్తవాన్ని ఎవరూ చేపట్టరనీ వ్యాఖ్యానించేవాడిని. మత గ్రంధాలు ఎన్నో వున్నాయి. అయితే వాటిలో బైబిలు చౌకబారు గ్రంథం. అది చదవాల్సిన అవసరమే లేదనుకున్నాను. ఇలాంటి మనోభావాలతో నేను పెరిగాను. అవిశ్వాసులైన వారి మనోనేత్రాలకు సాతాను గుడ్డితనం కలిగిస్తాడంటే యిదే.

చిన్నప్పటి నుంచి అతిదేవతా భక్తిలో పెరిగాను. శంకరాచార్యుని స్తోత్ర శ్లోకాలు నాకు కంఠతా వచ్చు. నాబాల్య స్నేహితుడు నాగేశంతో కలిసి చిన్నప్పుడు ఆడుకొనేవాడిని. తపస్సు చేయుటం, దేవుడు సాక్షాత్కరించటం యిలాంటి ఆటలు మాకిష్టం. రావణుడి శివస్తోత్రం ఏకబిగిని వల్లించేవాడిని. మమ్ముల్ని చూచి మా అమ్మగారు ఆశ్చర్యపొయ్యేది. గోవిందపురంలో మాయింటికి ఎదురుగా ఓ నంబికుటుంబం వుండేది. ఎక్కువగా వాళ్ల యింట్లో వుండేవాడిని. చదువు అంతగా కష్టపడకుండా సునాయాసంగా నాకు వచ్చింది. అయినా చదువు మీద శ్రద్ధ లేదు. కొన్నాళ్ళకు రెవిన్యూ డిపార్టుమెంటులో ఉద్యోగం చేశాను. అది వదిలేశాను. ఎక్కడా నిలకడలేదు. మానసికంగా అసంతృప్తి. ఆత్మశాంతి లేదు. శివానంద సరస్వతి రచించిన వేదాంత గ్రంధాలు ఎన్నెన్నో చదివాను.

నేను నరసరావు పేట హైస్కూల్లో చదువు కుంటున్నప్పుడు నతనియేలు అనే క్రైస్తవుల అబ్బాయితో స్నేహమైంది. అతడికి కవిత్వం పిచ్చి ఎక్కువ. యేసుప్రభువు చెప్పిన ఉపమానాలూ, ఆయన ప్రబోధాలను పద్యాల్లో రాసి తెచ్చేవాడు. నేను సరిచేసి పెట్టేవాడిని. నాకు నతనయేలు మంచి స్నేహితుడు. కాని అతడి మతం– నాకు అసహ్యం! అయినా అతడి ఎదుట నేనేమీ విమర్శించేవాడిని కాదు. సరే,

నేను ఇంటర్మీడియెట్ చదువుతూ మానేసి, ఆరోగ్య కారణాన్ని బట్టి కాకినాడలో మా అన్నయ్య దగ్గరకు వెళ్ళాను. ఆయన ఫారెస్టు డిపార్టుమెంటులో ఉద్యోగం చేసేవాడు. మాపెద్దక్కయ్య బాల్య వితంతువు. మాఅన్నయ్య దగ్గరే ఉండేది. నేను అక్కడే ఉంటూ ఉండగా నేనూహించని ఓ సంఘటన జరిగింది. సూత్రాల శేషగిరిరావు గారని ఒకాయన మాయింటికి వచ్చాడు. ఆయన మధ్వబ్రాహ్మణుడు. విదేశీయులకు తెలుగు భాష నేర్పుతున్నాడు. పాశ్చాత్య మిషనెరీల మధ్య ఆయనకు మంచి పేరుంది. గొప్ప ఉపాధ్యాయుడు.

మాటల సందర్భంలో శేషగిరిరావు నా విషయం ప్రస్తావించాడు. తనకు అసిస్టెంటుగా మిషనరీలకు తెలుగు నేర్పేందుకు నన్ను పెట్టుకుంటానన్నాడు. నేను సరే అన్నాను. మా అన్నయ్య వొప్పుకున్నాడు. తెల్లదొరలకు తెలుగు నేర్పుతూ కాకినాడ, రామచంద్రపురం, ఊటి, కొడైకెనాల్ ప్రాంతాలన్ని తిరిగాను. వారికి తెలుగు నేర్పటం నాపని. వ్యాకరణం నేర్పాలి. తెలుగులో వారితో సంభాషణ చేస్తూ వుండాలి. యోహాను సువార్త నాకివ్వబడిన వాచక పుస్తకం.

ఆచిన్న పుస్తకం చదివాను. అంతగా యిష్టం లేకపోయినా, ఉద్యోగం కోసం బలవంతాన చదివాను. మొట్టమొదట అందులో భాష విలక్షణంగా వున్నట్టు తోచింది. ఇంగ్లీషులో యోహాను సువార్త చదివి దాన్ని తెలుగులో సరిపోల్చుకొని అర్థం చేసుకున్నాను. ప్రతి వచనాన్ని చదివి భాషాపరంగా ప్రతిపదమూ విడదీసి వ్యాకరణం నేర్పుతూ ఉంటే దొరలు ఆశ్చర్యపోయారు. ఒక దొర నాతో అన్నాడు. “యువకుడువి. మంచి అనుభవమున్న ఉపాధ్యాయుడిలాగా యోహాను సువార్తలోని పాఠాలు మాకు నేర్పుతున్నావు. అభివృద్ధిలోకి వస్తావు” మరో దొరనన్ను ఏకాంతంగా చిక్కించుకొని “నీవు చదివి చెబుతున్నావే, ఈ యోహాను సువార్తనే గనుక నీవు నమ్మితే, తెలుగు దేశంలో మేటి బోధకుడి అవుతావు! దేవుడు నిన్ను దీవిస్తాడు.” అన్నాడు.

కొందరు దొరలునన్ను "సెమినరీకి పంపిస్తాము వెళతావా?" అనడిగారు. నేను నవ్వి "చివరికి నేను బోధకుణ్ణి అయ్యేది" అన్నాను. అయితే దేవుని సంకల్పంలో నేను బోధకుణ్ణే. మరో దొరప్రవచనం చెప్పాడు గూడా. "ఒకనొక రోజున నీవు సువార్తను ప్రకటించే ప్రసంగికుడి వవుతావు." నిజం– ఆ ప్రవచనమే నెరవేరింది. యోహాను సువార్తను ఎన్నో వందల సార్లు చదివాను. మిషనెరీల చేత చదివించాను. అందులో ఏ అధ్యాయంలో ఏముందో నాకు తెలుసు. కాని, యేసుక్రీస్తు నా రక్షకుడు కాడు. ప్రభువు కాడు! క్రైస్తవం నాకక్కర్లేదు. క్రీస్తుకు నేను వ్యతిరేకినేమీ కాను అనే వేదాంతం కల్పించుకున్నాను. క్రీస్తును నా హృదయంలోకి రానివ్వకుండా నా వూహలను సమర్థించు కోవటానికి ఎన్నెన్నో తార్కిక వాదనలను తయారు చేసుకున్నాను. యేసుక్రీస్తు ఒక్కడే దేవుడు కాడు. ఏదేవుడిని నమ్మినా ఒకటే. దేవుళ్ళమధ్య పోటీ ఏమిటి? ఏ దేవుడు గొప్పవాడు అని మనకెందుకీ వాదం? అందరూ ఒకటే అనుకుంటే సరిపోతుందిలే అనుకున్నాను. మతాల మార్పిడి తప్పు అని మిషనెరీలతో వాదించాను. దేవుని అవతారాలెన్నెన్నో! యేసుక్రీస్తు ఒక అవతారం అనేంతవరకూ వచ్చాను. మిషనెరీలు నన్నెంతో ప్రేమించారు. నేనెంత విమర్శించినా ఏమి అనేవారు కారు.

వారి దగ్గర ఉన్న పుస్తకాలెన్నో చదివాను. తద్వారా జ్ఞానంవృద్ధి అవుతుంది. అనుకున్నాను. యేసును అంగీకరించి క్రైస్తవుణ్ణి అవుతానని నేను కలలోగూడా ఊహించలేదు. కాని, దేవుని సంకల్పం నాపట్ల మరోలా ఉంది. మిషనెరీలు వేలకొలది మైళ్ళువచ్చి భాషనేర్చుకొని ఇక్కడి ప్రజలకు యేసుక్రీస్తు సువార్త బోధిస్తున్నారే? వీరి దీక్షప్రశంసనీయం అనుకున్నాను. అప్పుడప్పుడు నాకు అనిపించేది. ఎందుకని వీరెప్పుడూ ఊరి బయట నిమ్నజాతుల మధ్యే ఉండిపోతారు? అది నాకు అర్థంకాలేదు. యేసు అందరికీ ప్రభువంటూ, నిమ్నకులస్తుల మధ్యే ఉండి పని చేస్తారేమిటి? అని అడగాలనిపించేది గాని, ఎవరినీ ఆ ప్రశ్న అడగలేదు.

నాలో అనిర్వచనీయమైన సంఘర్షణ మహబూబ్ నగర్‌లో ఉండగా మొదలైంది. హెచ్.జి. క్రాన్ అనే మిషనెరీతో నాకు సన్నిహిత సహవాసం ఉండేది. ఆయన, నేనూ ప్రతిరోజు గంటల తరబడి ఆధ్యాత్మిక విషయాలు చర్చించుకొనే వాళ్ళం. ఆయనతో నా సంభాషణ నాకు గొప్ప ఆశీర్వాదంగా పరిణమించింది. జటిలమైన తియాలజీ సత్యాలు కరతలామలక అయ్యాయి. ఈసందర్భంలో నేనో మాటచెప్పాలి. బైబిలులో తప్పులు పట్టుకుందామని చదివాను. బైబిలే నన్నుచదివి నాలో తప్పులు పట్టుకున్నది. బైబిలు మామూలు పుస్తకమైతేగా! అది దైవావేశం వల్ల కలిగిన లేఖనం. దేవుని ముఖ నిర్గతమైన మాట జీవప్రదం. ఆధ్యాత్మిక శస్త్ర చికిత్సా సాధనం. మిషనరీ లెందరికో తెలుగు నేర్పాను. వారికి తెలుగు పరీక్షలకు సిద్ధపరిచాను. వారికి సంభాషణ, వ్యాకరణం నేర్పాను. యోహాను సువార్తలోని సారంశమంతా వారికినేర్పి, వారిచేత మాట్లాడించాను. మిషను కాంపౌండులోనే కాపురము ఉన్నాము.

ఆ కాంపౌండులో ఒక మిషనరీ, అతని చుట్టూరా కొన్నిక్రైస్తవ కుటుంబాలు, ఒకబడి,ఒకగుడి, ఆసుపత్రి. మిషనరీ చుట్టూ ఉపగ్రహాలు కొన్ని తిరుగుతూ ఉంటాయి. మిషను కాంపౌండు రాజకీయాలు ఒక పట్టాన ఎవరికీ అంతు పట్టవు. మిషనరీ ఆసరా చూసుకొని కొందరు అధికారం చెలాయించటం, ఒకరి మీద ఒకరు మిషనరీకి చాడీలు చెప్పటం– ఇదంతా చూస్తువుంటే నాకంతా అయోమయంగా కనిపించింది. అయినా క్రైస్తవ సందేశం నా హృదయాన్ని ఆకట్టుకుంది. క్రైస్తవులను సానుభూతితో అర్థం చేసుకోవడానికి ప్రయత్నించాను.

పరాయి దేశం నుంచి వచ్చిన మిషనరీ ఊరికి దూరంగా ఓ బంగళా కట్టుకుంటాడు. అతడికి పనివారు కావాలి. వంటపని, తోటలో పనిచెయ్యాడానికి కొన్ని కుటుంబాలు కాంపౌండులో నివాస మేర్పరచుకొని ఉంటాయి. తరువాత మిషను సంస్థల్లో పనిచేసే ఉపాధ్యాయులు, నర్సులు, డాక్టర్లు అదే కాంపౌండులో కాపురముంటారు. నేను వారిమధ్య కొంతకాలం ఉన్నాను.

నారాయణ పేటలో కొన్నాళ్ళు కుటుంబంతో ఉన్నాను. దేవుని వాక్యమనే బైబిలును సునిశితంగా పఠించాను. ఆలోచిస్తూ ఉన్నాను. ఎన్నోవ్యాఖ్యానాలూ చూచాను. బైబిలు సత్యం నన్ను ముద్దాయినిగా నిలబెట్టింది.

**(సశేషం)**

**మీ జీవితానికో అద్భుతం అవసరమా?**

అలాగైతే గుంటూరు, కన్నావారు 4వ లైన్లోని ఎల్షద్దాయ్‌చర్చిలో

**ప్రతినెల రెండవ శనివారం రాత్రి 10గంటల నుండి ఉదయం 5 గంటల వరకు**

ప్రజలందరికీ **జరిగే సంపూర్ణరాత్రి ప్రార్థనారాధన** లో ఆహ్వానం

బంధుమిత్ర సమేతంగా పాల్గొని దైవాశీస్సులు పొందండి.

అంతర్జాతీయ సువార్తికులు, అద్భుతఘడియ T.V.కార్యక్రమ సందేశకులు (9 నిమిషాలు గుండె ఆగి మృతిచెంది యేసుప్రభుని కృపవలన సజీవులైన) **బిషప్ డా॥ శాంతవర్ధన్ గారు** దైవ సందేశమిచ్చి ప్రతిఒక్కరికి ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు.

గమనిక: గుంటూరు, ఎల్షద్దాయ్‌చర్చిలో ప్రతి ఆదివారం ఆరాధన ఉదయం 11-00 గంటల నుండి మధ్యాహ్నం 2-00 గం॥ల వరకు

ప్రతి మూడవ శనివారం సా॥ 6 గం॥ల నుండి రాత్రి 10గం॥ల వరకు విజయవాడ, ప్రభోధబుక్‌సెంటర్,C.S.i ఆడిటోరియంలో వీరిచే మహిమాన్వితసభ జరిగించబడును.

ప్రతి సోమవారం ఉదయం **గం.6-30 ని.లకు "అద్భుతఘడియ"T.V** కార్యక్రమం '**శుభవార్త**' **T.V** ఛానల్లో వెలువడును.

అత్యవసరప్రార్థనాఅక్కరలకుఫోన్(0863)2354536,సెల్:09848113886

Email:santhavardhan@yahoo.com.

Web:www.goodnewsmessengers.org.in

**FOR FREE CORRESPONDENCE COURSES WRITE TODAY**

ABUNDANT LIFE STUDIES, P.O. BOX-318,
GUNTUR-522004 (CELL:9959952838)

Website:www.abundantlifestudies.org.in

**సమృద్ధి జీవం అధ్యయనాలు**

(ఇంగ్లీష్, తెలుగు భాషలలో)

ఉచిత కరస్పాండెన్స్ కోర్సుల నిమిత్తం నేడే మాకు వ్రాయండి.

మా అడ్రస్: అబండెంట్ లైఫ్ స్టడీస్, పోస్ట్‌బాక్స్-318,
గుంటూరు-522004 (ఫోన్:9959952838)

**మీ వీడియో, ఆడియో అక్కరలకై సంప్రదించండి**

**జేకి డిజిటల్స్**

1/2 సూర్యటవర్స్(బెంజిసర్కిల్ వద్ద)
నారాచంద్రబాబునాయుడు కాలనీ
విజయవాడ-520010
(ఫోన్:9849819094)

**For your**
**VIDEO & AUDIO**
**NEEDS VISIT**
**JAKIE DIGITALS,**
**VIJAYAWADA-520010**

# సువార్తలేని కరువు ప్రాంతములు

**10 గ్రామములకు ఒక్క సువార్తీకుడు, సంఘకాపరి కూడా లేని సువార్త కరువు ప్రాంతముల విషయములో ఆత్మల భారము కలిగిన సువార్తీకులు, సంఘకాపరులు, మిషన్ ఆర్గనైజేషన్స్ మమ్ములను సంప్రదించినచో పై ప్రాంతముల వివరములు తెలియజేసేదము.**



క్విజ్ **61**

# డిసెంబరు నెల ప్రశ్నలు?

పాఠకులను వాక్యపు జ్ఞానంలో పెంచటమే ఈ శీర్షిక ఉద్దేశ్యం.

**యోబు 11: నుండి 20 వరకు**

***1. దేవుని యొక్క స్వభావ లక్షణములు?***

***2. ఎప్పుడు దేవుని చూచెదనని యోబు నమ్ముచున్నాడు?***

**నవంబరు నెల ప్రశ్నలకు జవాబులు :**

**1. ఎవరు ధన్యుడు**

జవాబు : దేవుడు గద్దించు మనుష్యుడు ధన్యుడు. (యోబు 5:17)

**2. ఈ క్రింది అక్షరములను ఒక అర్ధవంతమైన వాక్యముగా మార్చుండి.**

**ఎ) డ్డు చి దా పు లో లో లు రు క గ్రు ని తె ల**

జవాబు : గ్రుడ్డులోని తెలుపులో రుచికలదా? (యోబు 6:6)

**బి) దు దు బా బూ ద దూ మ మొ లో శ్ర నుం ళి పు మి లో నుం ల ట్ట డి డి వ**

**జవాబు :** శ్రమ ధూళిలోనుండి పుట్టదు. బాధ భూమిలో నుండి మొలవదు.

**జవాబులు వ్రాసిన వారు :**

**శ్రీమతి జి. అన్నమ్మ దానియేల్,నర్సరావుపేట**

**పి. సంపూర్ణ సాల్మన్, నర్సారావుపేట**

**శాంతాగ్రేస్, మచిలిపట్నం**

**బి.ఎ. లాజరస్, నిడదవోలు**

**పాల్వాయి ధర్మేష్, అమీనాపురం**

## ఈ నెల పోషకులు :

| | | |
|---|---|---|
| బిషప్.డాక్టర్.ఎమ్.ఎస్.శాంతవర్ధన్, | గుంటూరు | 1000 |
| శ్రీ యడవల్లి ప్రసాదరావు | వరంగల్ | 1000 |
| డా ॥ హూస్సేనయ్య | బేస్తవారిపేట | 1000 |
| శ్రీ విల్సన్ సామ్యేలు | నెల్లూరు | 1000 |
| శ్రీ సరోజని దానం | అమెరికా | 1000 |
| శ్రీ బొకినాల ఇశ్రాయేలు | నెల్లూరు | 500 |
| అపో॥ ఎబినేజరు | హైదరాబాదు | 500 |
| రెవ.కె. సామ్రాట్ | ఒంగోలు | 500 |
| ఫాదర్॥సెల్వరాజ్ | కృష్ణాపురం | 500 |
| శ్రీమతి కనికరమ్మ | కోలవెన్ను | 200 |
| శ్రీమతి ఆనీమేరి | హైదరాబాదు | 200 |
| రెవ.థియోఫిలస్ | పులివెందుల | 200 |
| శ్రీమతి చంద్రకళ బోయెజ్ | ఒంగోలు | 200 |
| శ్రీ జంగాల ఆనందం | ఒంగోలు | 200 |
| శ్రీ మతి కె. సౌభాగ్యమ్మ | ఒంగోలు | 150 |
| శ్రీషేక్ బాషా | ఒంగోలు | 150 |
| శ్రీ పి.బి.వి. మణిప్రసాద్ | విజయవాడ | 150 |
| శ్రీ మనోజ్ కుమార్ | చేబ్రోలు | 150 |

## ఫీబా రేడియో కార్యక్రమాలు వినండి

1. **S.W.49MB** లో ప్రతిరోజు ఉదయం 7-00 గంటల నుండి 7-30 వరకు
2. **M.W.406.5 MB** లో ఆదివారం ఉదయం 7-35 నుండి 7-55 వరకు **All India Radio, Hyuderabad** లో "బ్రతుకుబాట"
3. **Internet Radio www.feebaomline.org**

పెద్ద కథ



# విశ్వాసంలో మరో మెట్టు

ఉదయం వస్తానని ఒంగోలు వచ్చి- మర్నాడు ఉదయం నాన్న (శంకర్‌రెడ్డి గారి) దగ్గరకు వెళ్ళాటానికి బయలుదేరుతున్నప్పుడు అల్లూరు నుండి ఓ వ్యక్తి వచ్చి ఉదయాన్నే నాన్న చనిపోయాడని చెప్పారు - ఆ విధంగా ఆకుటుంబము యొక్క ప్రేమ ఆరిపోయింది, రుణం తీరిపోయింది. ఇది 1976... నీతిమంతులు నశించుట చూచి ఎవరు దానిని మనస్సున పెట్టరు - భక్తులైన వారు తీసికొనిపొబడుచున్నారు కీడు చూడకుండ నీతిమంతులు కొనిపోబడుచున్నారని యెవనికినితోచదు. వారు విశ్రాంతిలో ప్రవేశించుచున్నారు. యెషయా 57:1-2

1994లో "మడిమెను పట్టుకొనినవాడు" అచార్య ఆరార్కే మూర్తిగారు ఆవిష్కరము తర్వాత వారి దగ్గర వుండి చాల ఉత్తరాలు వచ్చాయి. ప్రతి ఉత్తరం దేవుడు నీకు రాత వరం ఇచ్చాడు నీవు దానిని సద్వినియోగం చేసికో అని చెప్తుండేవారు. 91లో ఉద్యోగం మానివేసిన తర్వాత తమ్ముడు జోసఫ్ దగ్గర ఒక పోర్టబుల్ టైపుమిషన్ తీసుకొన్నాడు. అప్పుడప్పుడు దానిమీద ఉత్తరాలు వ్రాస్తుఉండేవాడు. తండ్రి గదిలో ఓ పాతపుస్తకం దొరికింది - చాల పాతది- "వాండరింగ్ ఇన్ ది వండర్ లాండ్" - అద్భుత ప్రదేశాలలో సంచారం ఇంగ్లాడ్ దేశమునుండి బయలుదేరిన ఆరుగురి బృందము బైబిల్‌లో పరిచయము చేయబడిన ప్రతి ప్రదేశములోను సంచరిస్తూ వారి అనుభవాలు వ్రాశారు - ఆ రచయిత పేరున్న కాగితంపోయింది. కాగితాలు తిరగేస్తుంటే అప్పడం కంటే తేలికగా ఇరిగిపోతున్నాయి- చాల అమూల్యమైన పుస్తకం ఏమి చెయ్యాలి ఎలా కాపాడుకోవాలి రెండు కార్బన్స్ పెట్టి మూడు కాగితాల మీద ఆపుస్తకము అంతా టైపు చేసాడు- ఇంక వేరే పనులేమి లేవు కదా. ఇప్పుడు ఆపుస్తకం మూడంతులు టైపు చేయబడినవి- సామ్యేలు దగ్గర ఉన్నది.

కనిగిరిలో తను వ్రాసిన కథ- కాదు వ్రాయలని ప్రయత్నించి ఆపివేసి సన్నివేశము- యాకోబు కుమారుడు యోసేపును ఐగుప్తు చెరసాలలో వెయ్యడం గుర్తుకు వచ్చింది. ఇప్పుడు తను వ్రాసిన పుస్తకం "మడిమెను పట్టుకొనినవాడు" ప్రజలలో ఉన్నది. తను ఇప్పుడు ధైర్యంగా పుస్తకం వ్రాయవచ్చును ఏది వ్రాయాలి- యాకోబు పుస్తకం వ్రాశాను కదా! ఆయన కుమారుని కథ వ్రాయాలి - ఆసమయములో సామ్యేలు చిన్నక్క మార్త మనోరమ ఆఖరి కుమారుడు జాన్సన్ ఎప్పుడు సామ్యేలు దగ్గర ఉండేవాడు- దస్తూరి చాల బాగుంటుంది- సామ్యేలు వ్రాయడం మొదలు పెట్టాడు. 4పేజీలు ప్రింటు అవ్వాలంటే వందరూపాయల పేపరు కావాలి....

సామ్యేలుకు గుర్తులేదు కాని ప్రతి రోజు వందరూపాయల పేపరు కొనుకొచ్చి రెండవ కుమారుడు చంటికి ఇస్తే సాయంకాలం లోపల ప్రింటు చేసి ఇచ్చేవాడు. అలా మొదటి భాగము, పుస్తకము "జప్నత్పనేహు" అని పేరుతో విడుదలయింది. తర్వాత భాగము "ఆసెనతు" అనే పేరుతో ప్రింటు అయినది. రోజుకు నాలుగు పేజీలతో బైండిగ్ కూడ ఒకేసారి జరిగింది. మొత్తం ప్రింటు అయిన తర్వాత పిన్నువేసి మొత్తం వెయ్యిపుస్తకాలు తన ఆఫీసు ఎదురుగా చెక్కసోఫాలో కట్టలు కట్టి ఉంచాడు-ఇప్పుడు పై అట్టవెయ్యాలి- అట్ట వెయ్యాలంటే ఒకేసారి నాలుగు వేలరూపాయలు కావాలి- ఎవరు రాలేదు ఇవ్వలేదు ఆరునెలలు గడచిపోయాయి. క్లోపేట వాస్తవ్యడే పుసులూరి ప్రేమచంద్ర ప్రసాద్ పూర్వం సామ్యేలు ప్రింటింగ్ ప్రెస్ దగ్గర మిషన్ హాస్పెటల్‌లో పనిచేస్తుండేవాడు. ఇప్పుడు కువైట్‌లో ఉద్యోగం- సెలవులో ఒంగోలు వచ్చినప్పుడల్లా సామ్యేలును కలసి కొంచం సేపు మాట్లాడి వెళ్తుండేవాడు- ప్రసాద్‌ని అడిగితే సంతోషంగా డబ్బు ఇస్తాడు కాని అడగలేదు- ఇంతకుముందు మూడు సంవత్సరాలు నుండి ప్రసాద్ సామ్యేలు ఆఫీసుకు వచ్చినప్పుడల్లా - సామ్యేలుకు ఏదైనసహాయం చెయ్యాలన్నట్లుగా ప్రవర్తించేవాడు కాని సామ్యేలు అడగలేదు. ప్రసాద్ ఆఫీసులో కొంచెంసేపు

మాట్లాడి బయటకు వెళ్తు– అన్నా ఈ పుస్తకాలు ఏమిటి ఇలా కుప్పగా పడేసావు అన్నాడు. అవి "ఆసెనతు" పుస్తకము– అన్నాడు సామ్యేలు ఎందుకు ఇలా పడేసావు అన్నాడు. ఇంతవరకు ప్రతిరోజు ప్రభువు రెండు వందలు ఇస్తుంటే అవి ప్రింటు అయినవి. ఇప్పుడు ఒక్కసారి చాల మొత్తము కావాలి కదా.! అట్టలు వెయ్యాలి నాలుగు వేలు ఒక్కేసారి కావాలి. అందుకు ఆరు నెలల నుండి అలాగే ఉన్నవి అన్నాడు. ప్రసాద్ విని బయటుకు వెళ్ళిపోయాడు మరలా వదిహేను నిమిషాలలో వచ్చి అయిదు వేలరూపాయల చెక్కును సామ్యేలు చేతిలో ఉంచాడు. సామ్యేలు సంతోషానికి అవదులు లేవు కూర్చో ప్రసాద్ అన్నాడు ప్రసాద్ కూర్చున్నాడు.

1972లో మీతమ్ముడు పరిమళ దక్షణామూర్తి ఈ ఆఫీసులో నాతో కలసి కొద్దినెలలు పనిచేసాడు. పాపం ఇప్పుడు లేడు కదా! అతని జ్ఞాపకార్ధం నువ్వు "ఆసెనతు" అట్టకు విరాళం ఇచ్చేవని వేస్తాను "పరిమళ" ఫోటో ఒకటి ఇవ్వు అన్నాడు సామ్యేలు.

మరునాడు ఆసెనతు అట్టతో ముస్తాబవ్వటానికి ప్రెస్‌కి వెళ్ళింది. ఆరోజు పోస్టులో ఒకకార్డు వచ్చింది యస్.దేవదానము.160 ఆదెయ్య నగర్ –సికింద్రబాద్ కొడవటికంటి గారికి– జప్పత్నేహు పుస్తకం చదివాను– "ఆసెనతు" కొరకు ప్రింటర్స్‌కి రెండు ఉత్తరాలు వ్రాశాను జవాబు లేదు– దయచేసి ఆసెనతును పోస్టులో పంపగలరు అని వ్రాశాను. వెంటనే దేవదానము గారికి కొడవటికంటి నమస్కారములు– ఆసెనతుకు అట్టలు ఇంకా వెయ్యలేదు. అందువలన వారంరోజుల తర్వాత మీకు పుస్తకం పంపిస్తాను– అయితే అట్టలు వెయ్యని – ఆసెనతు పుస్తకం ఒకటి హైద్రరాబాద్ బంజారాహిల్సు నందినగర్ బాప్టీస్టు చర్చి దగ్గర నివశించే నాకుమార్తె "రణిత" ఇంట్లో ఒకటి ఉన్నది– మీరు వెళ్తే అమ్మాయి ఇస్తుంది అని వ్రాశాడు. వారంరోజుల తర్వాత సామ్యేలుకు మరలా ఉత్తరం వచ్చింది.

కొడవటికంటి వారికి యస్.దేవదానం వ్రాయుట. అయ్యా– నావయస్సు 85 సంవత్సరములు – నేను బస్‌లో ప్రయాణం చెయ్యాలేను కనుక బంజారహిల్సుకు రానుపోను 85 రూపాయలకు ఆటో మాట్లాడుకొని బెంజారహిల్సులోని 14వ రోడ్డులోని మీ అమ్మాయి "రణిత" వద్దకు వెళ్ళాను ఆమె కాఫిఇచ్చి "ఆసెనతు"తో పాటు "మడిమెను పట్టుకొనినవాడు" పుస్తకము కూడ ఇచ్చినది– నేను ఇంటికి వచ్చి వెంటనే "ఆసెనతు" చదివాను. నేను ఖర్చుపెట్టిన డబ్బులు– ఆపుస్తకము కొరకు నేను పడిన శ్రమ ఆపుస్తకము చదివినప్పుడు కల్గిన ఆనందమునకు సరిపోవు.

దేవుడు మీతో ఇలాంటి పుస్తకాలు ఇంకా వ్రాయించాలని ప్రార్ధిస్తున్నాను. మా ఇల్లు సికింద్రబాదు స్టేషన్‌కి చేరువలోనే ఆదెయ్య నగర్‌లో ఉన్నది. పూర్వం దీనిని గాసమండ్రి అని పిలిచేవారు. ఈ ప్రాంతమునకు వచ్చినప్పుడు తప్పక మాఇంటికి రండి అని వ్రాశాడు. సరిగా అదే సమయములో రోకళ్ళ కుమారి అనే యవనస్తురాలు విశాఖ నర్సింగ్‌స్కూలు నుండి "ఆసెనతు" పుస్తకం గూర్చి ఎంతో శ్లాగిస్తూ ఉత్తరం వ్రాసింది.

సామ్యేలుకు తనుకూడ నిజంగా ఓ రచయిత నయ్యాడా? అని అనుమానం కలిగేది.

▪ ▪ ▪

మద్రాసులోని ఐ.బి.యల్. కు వెళ్ళాడు మొదటి అంతస్తులో బెంచిమీద తెల్లని లాల్చీ పైజామా వేసికొనిన ఓ వ్యక్తి బెంచిమీద కూర్చున్ని ఉన్నాడు. సామ్యేలు ఆయన ప్రక్కన కూర్చున్నాడు. ఆయన సువార్తికునివలె ఉన్నాడు. సామ్యేలు చేతిలో ఉన్న "జప్పత్నేహు" పుస్తకమును ఆయన తీసికొని చదవటం ప్రారంభించాడు– పదిహేను నిమిషాలు చదివిన తర్వాత ఈ రచయిత ఎక్కడ ఉంటారు. ఇంత వ్రాసిన వాడు ఆయనను గురించి కొంత వ్రాసుకోవాలికదా! అన్నాడు.

నేనే సార్ రచయితని అన్నాడు సామ్యేలు– ఆయన వెంటనే లేచి ఏమి? చాలబాగుంది. యోసేపు వాళ్ళ అమ్మ సమాధిదగ్గర నాకు చాల వేదన కలిగింది అన్నాడు. ఆయన పేరు యస్. విజయానందం విశాఖపట్నం అని తెలుసు

**మిగతాది 23 వ పేజీలో**

# వేద వేదాంగముల‌లో క్రీస్తు

శ్రీమతి పి.వి.దేవకరుణమ్మ, చీమకుర్తి

**1.** వేదంలో "ఓం" అనగా ఒక పదము లేక శబ్దము లేక వాక్యము యజుర్వేదము 36అ. 3వ. మంత్రము ప్రకారము దేవుడు "ఓం" కార స్వరూపం గలవాడు. వయస్సు పరిమితియన్నది లేదు. "ఓం" కార స్వరూపము నకు "స్వయంభవు" అని పేరు కూడా పెట్టబడియున్నది. తనకు తానైయున్నవాడని అర్థం లేక స్వయంభవుడు. అదృశ్య స్వారూపమునకు"స్వయంభవు" అనికూడా పెట్టబడియున్నది

ఇక పరిశుద్ధ గ్రంథంలో చూచిన "ఆదియందు వాక్యముండెను. వాక్యము దేవుని యొద్ద నుండెను. వాక్యము దేవుడై యుండెను." యోహాను 1:1. 1:14లో ఆ వాక్యమే శరీరధారియై కృపాసత్య సంపూర్ణుడుగా మన మధ్య నివసించెను. (యేసుక్రీస్తు) ఇక. నిర్గమకాండం 3:14లో "ఉన్నవాడు" అని చూస్తున్నాం కాన ఓం కార స్వరూపుడే యేసుక్రీస్తు అని ఋజువగుచున్నది. హెబ్రి 13:8, ప్రక 1:8, ప్రక 1:18 పరిశీలించిన ఆ వాక్యభాగములలో యేసుక్రీస్తును చూడగలము.

**2. తరువాత ద్వయోపనిషత్తులో "గురు" అనగా ఇలా వ్రాయబడి యున్నది. "గు" శబ్ద అంధకారస్వాత్ ''రు'' శబ్ద తన్నిరోధకః అంధకార నిరోధత్వాత్ "గురురిత్యభిదీయతే"**

**భా॥** "గు" అనగా చీకటి అని అర్థం. "రు" అనగా వెలుగు అని అర్థం చీకటిని పోగొట్టి వెలుగును కలిగించువాడు గురువు లేక గురుబ్రహ్మ లేక దేవుడని అర్థమిచ్చుచున్నది. అదే సత్యం దైవ గ్రంథంలో యోహాను 8:12 పరిశీలించిన నేను లోకమునకు వెలుగును. నన్ను వెంబడించువాడు చీకటిలో నడువక జీవపు వెలుగు కలిగియుండును. అని క్రీస్తు అంటున్నారు. యోహాను 9:5, 12:46లో ''యేసు'' లోకమునకు వెలుగైనట్లు పరిశీలిస్తున్నాం. కాన యేసుక్రీస్తు చీకటిని వెళ్ళగొట్టి వెలుగునిచ్చిన ప్రదాత. 1పేతురు 2:9 లో చీకటిలో నుండి ఆశ్చర్యకరమైన వెలుగులోనికి పిలిచాడని చూస్తున్నాం. మత్తయి 3:9,10 లో క్రీస్తు ఒక్కడే గురువని వ్రాయబడియున్నది.

**3. యజుర్వేదం 36అ. 3వ. "జన్మనజాయతే సూద్రంకర్మన జాయతే ద్విజం"**

అనగా ప్రతి మానవుడు పుట్టుకచేత శూద్రుడు, శూద్రుడనగా నీచమైన కులజుడు, అయినా సంస్కారముచేత బ్రాహ్మణుడగుచున్నాడు. ద్విజుడు లేక రెండవ జన్మమెత్తిన వాడగుచున్నాడు. బైబిల్ నందు రోమా 3:11లో "నీతిమంతుడు లేడు ఒక్కడును లేడు 3:23లో ఏ బేధములేదు అందరు పాపాత్ములే" అని తెలియబడుచున్నది. అనగా ప్రతి మానవునికి 2వ జన్మ అవసరం. 1) శరీరజన్మ 2) ఆత్మజన్మ లేకపోతే పరలోకములో మోక్షం లేక స్వర్గములో చేరలేడు. అదే పరిశుద్ధ గ్రంథంలో యేసుప్రభువుల వారేమంటున్నారు. యోహాను 3:3లో "ఒకడు క్రొత్తగా జన్మించితేనే గాని అతడు దేవుని రాజ్యం చూడలేడు" అదే ద్విజత్వం, క్రొత్తజన్మ, ఆత్మజన్మ, ప్రతి మానవునికి అవసరం లేకుంటే జన్మజాయతే శూద్రమే. అలాంటి వారికి నిత్య నరకమే తథ్యం.

**4. సామవేదమందలి 2వ భాగమైన తాండియా మహాబ్రాహ్మణము నందు వ్రాయబడి శ్లోకం.**

**"ప్రజాపతిర్దేవేభ్యం ఆత్మానాం- యజ్ఞం కృత్వం ప్రాయశ్చిత్"**

**భా॥** "ప్రజలను పాలించువాడు ప్రజల పాప పరిహార్ధ నిమిత్తమై తన స్వంత శరీరమును నలుగొట్టుకొని యజ్ఞం చేయును." ప్రజాపతి అనగా సృష్టికర్త లేక బ్రహ్మ లేక దేవుడు అని అర్థం.అందుకే ఆర్యులు "అహం" అనగా పరిశుద్ధుడైనా, సృష్టికర్తయైన దేవుడు యజ్ఞమైపోతేనే రక్షణ కలుగునని అన్నారు. బైబిల్ నందు యోహాను 10:18లో పరిశుద్ధుడైన యేసు అంటున్నారు. ఎవడును నా ప్రాణం తీసికొనడు నా అంతట నేనే పెట్టుచున్నాను. దానిని పెట్టుటకు నాకు అధికారం కలదు. దానిని తీసికొనుటకు నాకు అధికారం కలదు. నా తండ్రివల్ల ఈ ఆజ్ఞను పొందియున్నాను" నేను ప్రాణం పెట్టకపోతే మీకు రక్షణ లేదని భావం. అందుకే నేను వచ్చియున్నాను. హెబ్రి 9:12చూచిన మేకల యొక్కయు, కోడెల యొక్కయు రక్తముతో కాక తన స్వరక్తంతో ఒక్కసారే పరిశుద్ధ స్థలంలో ప్రవేశించెను.

కాబట్టి యేసుప్రభువు ఒక్కడు మాత్రమే సర్వమానవాళి నిమిత్తమై యజ్ఞమైన దేవుడు, మృత్యుంజయుడు అని ఋజువగుచున్నది. హెబ్రీ7:26లో "పవిత్రుడు, నిర్దోషి, నిష్కల్మషుడు పాపులలో చేరక ప్రత్యేకముగా ఉన్నవాడు. ఆకాశమండలంకంటే మిక్కిలి హెచ్చైనవాడు. ఇట్టి ప్రధానయాజకుడు మనకు సరిపోయినవాడు" అని దైవగ్రంథం చాటుచున్నది.

**5. ఇంక తాండియా మహా బ్రాహ్మణమునందు మరొక శ్లోకం "సర్వపాప పరిహారో రక్తప్రోక్షణ అవశ్యకం తద్ రక్తం పరమాత్మేన పుణ్యదాన బలియాగం"**

**భా॥** సర్వపాపములు విడుదల కావలయునంటే (రక్షింపబడవలెనంటే) రక్తప్రోక్షణ అవసరం, రక్తం ప్రోక్షింపబడకుండ పాపవిమోచన కలుగదు. ఆ రక్తం పరమాత్ముని కొరకు పుణ్యమైన దానమును, మరియు యాగమైయున్నది, అదే పరిశుద్ధ గ్రంథంలో 1యోహాను1:7లో "యేసు" మన పాపములను మనము ఒప్పుకొన్నట్లయితే ఆయన నమ్మదగినవాడు నీతిమంతుడు గనుక మన పాపములను క్షమించి సమస్త దుర్నీతి నుండి మనలను పవిత్రులనుగా చేయును.

**6. సామవేదం నుండి మరొక శ్లోకం: "లిహ్వ్యా గోప్తారం మహా క్త్వాదధిన, కుర్యంతి హవ్వ యాన పర్వతా సీన్"**

**భా॥** అవతరించబోవువాడు కన్యక గర్భమందు పశువులశాలలో జన్మించును అని భావం. ఇదే సత్యం యెషయా 7:14లో పరిశుద్ధ గ్రంధమందు కన్యక గర్భవతియై కుమారుని కని అతనికి "ఇమ్మానుయేలు" అని పేరు పెట్టును ఇమ్మానుయేలు అనగా దేవుడు మనకు తోడని అర్ధము. యెషయా ప్రవక్త క్రీస్తుకు పూర్వము షుమారు 700 సంవత్సరాల క్రితమే ప్రవచించాడు. కాన యేసుప్రభువు లేఖనాల ప్రకారం ఈ భూలోకంలో అవతరించిన ప్రవచనాత్మక పురుషుడు, కావున వేదాలలో కూడా క్రీస్తు జన్మను చూస్తున్నాము. లూకా 1:31,32,35 వచనాలలో క్రీస్తు కన్య గర్భమున పరిశుద్ధాత్మ శక్తివల్ల అవతరించినట్లు చూడగలం. లూకా1:35లో పరిశుద్ధాత్మ నీమీదికి వచ్చును. సర్వోన్నత శక్తి నిన్ను కమ్ముకొనును కనుక పుట్టుబోవు శిశువు పరిశుద్ధుడై దేవుని కుమారుడనబడును"

**7. బృహదారుణ్యక ఉపనిషత్తులో ప్రార్ధన: "అసతోమా సద్గమయా– తమసోమా జ్యోతిర్గమయా మృత్యోర్మ అమృతంగమయా– ఓం శాంతి,శాంతి,శాంతి"**

భా॥ హే! ప్రభూ "మేము అసత్యములో ఉన్నాము. మమ్మును సత్యములోనికి నడిపించుము, మేము చీకటిలో ఉన్నాము, మమ్మును వెలుగులోనికి నడిపించుము. మేము మృత్యువు లేక మరణము (నిత్య నరకం)లో యున్నాము. మమ్ము నిత్యజీవము లోనికి నడిపించుము మేము అశాంతిలోయున్నాము మమ్ముశాంతిలోనికి నడిపించుము." అని దీనియొక్క భావము. ఇదే సత్యం పరిశుద్ధ గ్రంథంలో యోహాను 14:6 నందు "నేనే మార్గము. నేనే సత్యము, నేనే జీవము, నా ద్వారానే తప్ప ఎవడును తండ్రి దగ్గరకు లేక పరలోకంలో చేరలేడు" అని యేసుప్రభువే అంటున్నాడు. రోమా6:23లో "పాపమువల్ల వచ్చే జీతం మరణం అయితే దేవుని కృపావరము మన ప్రభువైన యేసుక్రీస్తునందే నిత్యజీవం" అనియును. యోహాను 14:27లో "నా శాంతినే మీ కనుగ్రహించుచున్నాను" అని వ్రాయబడియున్నది. అనగా అసత్యంలో నుండి సత్యంలోనికి నడిపించేవాడు. చీకటిలో నుండి వెలుగులోనికి అంతే కాదు. ఆశ్యర్యకరమైన వెలుగులోనికి నడిపించేవాడు. మరణంలో నుండి జీవంలోనికి నడిపించేవాడు, అశాంతిగలవారిని శాంతిలో నికి నడిపించేవాడు "యేసు" ప్రభువే. కనుక వేదాలలో కూడా "యేసు" ప్రత్యక్షమవుతున్నట్లు ఋజువగుచున్నది.

**8. మనుస్మృతి ద్వితీయం అధ్యాయన, సంధ్యావందనం చేసే వేళలో ప్రార్ధన.**

**శ్లో॥ పాపోహం పాపకర్మణాం పాపాత్మా పాప సంభవం: త్రాహిమాం కృపాయా దేవా– శరణాగత వత్సలా॥**

**భా॥** ఓ దేవా! నేను పాపములో పుట్టి పాపములోనే యున్నాను. పాపినైన నేను నిన్ను శరణు జొచ్చుచున్నాను. నీవు నాపై కృప చూపుము అనగా నాపాప బంధకములో నుండి నన్ను విమోచింపుము అని శ్లోక భావం. ఇదే విషయం పరిశుద్ధ గ్రంథంలో దావీదు మహరాజు కీర్తన 15:5లో ఓదేవా! నేను పాపములో పుట్టినవాడను. పాపము లోనే నాతల్లి నన్ను గర్భము ధరించెను. 7 లో నేను పవిత్రు డగునట్లు హిస్సోపుతో నా పాపము పరిహరింపుము.

**(సశేషం)**

# మదర్‌తెరీసా

శ్రీ యదవల్లి ప్రసాదరావు, హైదరాబాదు

వేరే మతాల వారు సహనం చూపాలని, సుసిక్షితులకు కౌన్సిల్‌లో ప్రాధాన్యం కల్పించుట, పాతపద్ధతిలో దుస్తులు, లాటిన్ భాష ఉపయోగములో కొన్ని మార్పులు తెచ్చారు. ఈ మార్పులన్ని క్రొత్త పోప్‌గారైన పాల్॥ గారు అంగీకరించి కొనసాగిస్తారని తెలిపారు. అంతముందే ఆయన కౌన్సిల్‌లో ప్రాముఖ్య పాత్ర పోషించారు. భారత దేశము పట్ల తనకు మక్కువ ఉన్నట్లు క్రొత్త పోప్‌పాల్ గారు తెలిపారు. 1964 సంవత్సరంలో పోప్‌గారు భారత దేశానికి వస్తున్నట్లు ప్రకటించినప్పుడు మదర్ తెరీసా చాలా సంతోషించారు.

1964వ సం॥లో పోప్‌గారు అమెరికా దేశాన్ని సందర్శించినప్పుడు ఆయన పర్యటన సందర్భంగా వాడుకోవడానికి ఫోర్డ్‌మోటారు కారు కంపెనీవారు అతి విలాస వంతమైన లింకన్ కారులను బహుకరించారు. అమెరికా పర్యటనానంతరం పోప్ భారత దేశానికి వచ్చినప్పుడు మరో విమానంలో ఆకారుకూడ భారతదేశం వచ్చింది. ఆ విలాసవంతమైన కారును పోప్ తన భారత పర్యటనలో వాడుకున్నారు. భారతదేశం వదిలి వెళుతున్నప్పుడు ఆ ఖరీదైన కారును మదర్‌తెరీసాకు బహుకరించారు. వారు, తన నిరుపేదల వసతిగృహాలు ఆ ఖరీదైన విలాసవంతమైన కారును వాడుకోలేమని మదర్‌కు తెలుసు కానీ పోప్‌గారి మీద అపార గౌరవంతో అయిష్టంగానే ఆబహుమతిని అంగీకరించింది. ఆ కారును ఏమి చేయాలనే సమస్యకు పరిష్కార మార్గం బోధపడింది. తనకు బహుమతిగా ఇచ్చిన కారును తాను అమ్ముకొన వచ్చుననుకొని వందరూపాయల లాటరీ టికెట్లును 5000 ముద్రించింది. ఆ లాటరీ టిక్కెట్ల అమ్మకం ద్వారా, లాటరీ నిర్వహణ వల్ల ఆకారుకు అయిదు లక్షల రూపాయలు వచ్చాయి. అనుకోకుండా వచ్చిన ధనం ఆమె సంతోష పరచింది. ఎందుకంటే ఆమొత్తాన్ని కలకత్తాలోని శాంతినగర్ కుష్టువ్యాధి పునరావాస పథకంలోని భవనాలకు కేటాయించింది. ప్రభువు దయచేసే మార్గాలు కదా! అనుకున్నది మదర్‌తెరీసా.

27 మే, 1964న భారతప్రధాని జవహర్‌లాల్ గారు చనిపోయారు. ఆయన తర్వాత ఆయన కుమార్తె ఇందిరా గాంధి ప్రధానమంత్రి కాలేదు కాని నెహ్రూ గారి మంత్రివర్గంలో హోంమంత్రిగా ఉన్న లాల్‌బహుదూర్ శాస్త్రిగారు ప్రధానమంత్రి అయ్యారు. మదర్‌తెరీసా క్రొత్త గృహాన్ని భారతదేశంలో నలుమూలలా ప్రారంభిస్తున్నారు. బెంగాల్‌లోని డార్జిలింగ్‌లో, దక్షిణ బీహార్‌లోని జంషెడ్‌పూర్‌లో, సెయింట్ ఫ్రాన్సిస్ గ్జేవియర్ గారి ఆలయమున్న గోవాలో, కేరళలోని త్రివేండ్రంలో క్రొత్తగృహాల్ని ప్రారంభించారు. మిషనరీ ఆఫ్ ఛారిటీస్ సంస్థలో రెండు వందల పైబడి సిస్టర్లు ఉన్నారు. ఎప్పుడో గాని చేరిన సిస్టర్స్ తిరిగి వెళ్లడం జరుగుతుంది. బ్రదర్స్ సంఖ్యకూడా నెమ్మదిగా పెరుగుతుంది. ప్రాణాంతకమైన జబ్బులకు లోనై ఏసిస్టర్స్ గాని బ్రదర్ గాని చనిపోలేదు. అయితే 1964 సం॥లో ... వసతిగృహం అధిపతి అయిన సిస్టర్స్ రియోనియా కలకత్తాలోని మదర్ హౌస్‌లో మీటింగుకు వచ్చారు. మదర్ తెరీసా ఆమె ముఖంలో బలహీనతను గ్రహించి నీవు సరిగా విశ్రాంతి తీసుకుంటున్నారా అని అడిగారు. నీ ముఖం జబ్బుతో ఉన్నట్లు అనిపిస్తుందన్నప్పుడు తనలోని బాధంతా వ్యక్త పరుస్తు గొంతులో బాధగా ఉన్నదని చెప్పింది. అలా అన్న కొన్ని

గంటల్లోనే సిస్టర్స్ లియోనియా ఛాతీలోను, గొంతులోను బాధతో మెలికలు తిరుగుతుంది. జ్వరము, పొడిదగ్గు మొదలయింది. మదర్‌తెరీసా ఆమె పరిస్థితికి తన హృదయంలో బాధపడి ప్రభువా లియోనియా బాధనుండి తప్పించు నాయానా అని ప్రార్థించింది. వెంటనే హాస్పటల్‌కి హుటాహుటిగా తీసుకెళ్ళింది. దారిలో తెలుసుకున్న దేమంటే సిస్టర్‌ను కుక్క కరిసిందని ఆమె గాయాన్ని శుభ్రపరచి కట్టు కట్టారు గాని ఆలస్యమగుట వలన చేయిదాటి పోయిందని అర్థమయింది. మరణపాశకమైన పొరపాటు చేసిందని మదర్‌తెరీసా బాధపడ్డారు. డాక్టరు గారు మదర్ తెరీసా భయపడి జరగకూడదని అనుకున్నది నిజమని నిర్ధారణ చేశారు. సిస్టర్ లియోనియాకు రేబీస్ వ్యాధి ముదిరి పోయిందని, భూమిపై ఆమెకున్న వ్యాధి నయంచేసే చికిత్స ఆతరుణంలో లేదని చెప్పారు. సిస్టర్ యొక్క అంతము మహా బాధాకరంగా ఉంటుందని డాక్టరు గారు విచారంతో చెప్పారు. సిస్టర్ లియోనియా క్రీస్తుసేవలోనికి వచ్చినప్పుడు మదర్ ఆమెను ఎంతగా ఆదరించారో. ఇప్పుడు కూడా క్రీస్తుప్రభువు దగ్గరకు చేరుతున్న ఆమెను తన ఒడిలో పెట్టుకుని లాలించారు. కాని సిస్టర్ శరణం మెలికలు తిరుగుతు, భరించరాని బాధతో విలవిలలాడింది. ఆమె చనిపోయిన తీరు చాలా బాధకరమైనది . మదర్‌తెరీసా సిస్టర్స్ శిక్షణలో ప్రతిసారి ప్రతి ఒక్కరికి కుక్కలు కరవకుండా జాగ్రత్త తీసుకోవాలని, కరిసినా వెంటనే చికిత్స పొందాలని చెప్పేవారు. సిస్టర్ లియోనియాకు కూడా చెప్పేఉంటారు కాని ఆమె జాగ్రత్త పడలేదు. ప్రభువా! నీ సహాయము, నీశక్తి లేకుండా ఏమీ చేయలేమని మదర్‌తెరీసా ప్రార్థన చేశారు.

1964వ సం॥లోనే మదర్‌తెరీసా ప్రయాణిస్తున్న కారు డార్జిలింగ్ వెళుతున్న రోడ్డులో హఠాత్తుగా ఆపడంవలన ఆమె తల గుద్దుకొని బలమైన గాయమై పందొమ్మిది కట్లు వేస్తేగాని గాయం మూయబడలేదు. విస్మయమొందిన అప్పటి భారతదేశ సమాచారమంత్రి ఇందిరా గాంధి ఆమెను చూడడానికి వెంటనే డార్జిలింగ్ చేరుకొని పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించి వెళ్ళారు. మందులు తీసుకోవడం వలన ఆమెకు మత్తుతో ఎక్కువ విశ్రాంతిగా పడుకునేవారు. కాని పని విషయంలో మదర్ తెరీసా అవిశ్రాంతిగా శ్రమించేవారు. ఎంత ఎక్కువ చేయగలిగితే అంత ఎక్కువ పనిచేసేవారు. ప్రభువు దయచేసిన సమయాన్ని ఆయన సేవలో సద్వినియోగం చేసుకోవడం ఆమె ఆచరించిన జీవిత విధానం.

(సశేషం)



సాక్ష్యము

# దేవుడు చేసిన మేలులు

మాది ఒక చిన్నగ్రామము. కడప జిల్లా పులివెందుల కు 10 కి.మి దూరములోనున్న అచ్చువెల్లి.

మా తండ్రి దేవదానము, మాతల్లి సువార్తమ్మ. వారికి విద్యలేదు చాలా బీద కుటుంబము. నా చిన్నవయస్సులోనె నేను నత్తివాడను, మోషే మాదిరి నోటి మందము గలవాడను. మోషే జీవితాన్ని జ్ఞాపకము చేసికుంటూ ప్రార్థించాను. దేవుని కృపవల్ల నానోటి మాంద్యమును దేవుడు లేకుండా చేసినాడు. నా జీవితాన్ని దేవునికి సమర్పించి జీవించెవాడను. నా విద్యార్థి దశలో అనగా యస్.యస్.యల్.సి. పూర్తిచేయడానికి పలు కష్టములు అనుభవించుచు, కూడులేక, బట్టలులేక, ఒక రూపాయకు కూలికి పనిచేస్తుయుండెవాన్ని.

యస్.యస్.యల్.సి. రెండుసార్లు ఫెల్అయినాను, నేను ఏలాంటి చెడ్డపేరుతో జీవించె వాడనుకాను. కాని తప్పిపోయినందున సమాజములో అవమానము భరించలేక ఆత్మహత్యకు పాల్పడిన్నాను, ఎక్కడికో పోవుచున్నాను. కొంత దూరము పోయిన తర్వాత నా వెనుక ప్రక్కనుండి ఒక స్వరము విన్నాను. అదేమనగా "నా కుమారుడా నీవు బయపడవద్దు నేను నీకు తోడుగానున్నాను" అనె స్వరము వినబడింది. వెనుకకు తిరిగి చూశాను ఎవ్వరులేరు. ఇది దేవుని స్వరము అని తలంచి, చనిపోయి సాధించేది ఏమి లేదు బ్రతికి సాధించాలి అని దైర్యము తెచ్చుకొని తిరిగి ఇంటికి వచ్చేశాను.

పరీక్ష ఫీజు కట్టేదానికి డబ్బులు లేవు. మా తండ్రి ఇవ్వలేని పరిస్థితులలో ఉన్నాడు. రోజుకు 1రూ. కూలీపనికి పోతూ అలా 16 రోజులు కూలికిపోయి 16రూ సంపాదించి ఫీజుకట్టి, పగలు కూలిపని రాత్రిపూట కిరోసిన్ బుడ్డితో చదివి పాస్ అయినాను. దేవునికి స్తోత్రములు.

యస్.యస్.యల్.సి. ఫాస్ అయిన తర్వాత పై చదువులకు పోవుటకు స్తోమతలేదు. మా తండ్రి కోరిక ఒకటి "రోగులకు సేవ చేయుటకు నీవు పోరాడాలి" ఏమి అర్థము కాలేదు ఏమి చేయాలన్నా పరలోకములో నున్న తండ్రి కోరికను తీర్చుట ఈనాడు మన అందరిమీదనున్నది. ఆనాడు నాతండ్రి కోరికను తీర్చుట నా భాద్యత అయి ఉండెను. ప్రార్థనలో పెట్టాను. 1పేతురు 5:8 నీ చింత యావత్తు నా మీద వేయుడని వాక్యములో చెప్పినట్లు సమస్తము ఆయనమీద వేసినాను. మరియు సామెతలు 16:3 నీ పనుల భారము యెహోవామీద వేయుము. అప్పుడు నీ ఉద్దేశ్యములు సఫలమగును అనే వాక్యములు నన్ను బలపరచినవి.

అప్పటి కాలములో మా ప్రాంతములో డివిజినల్ చైర్మెన్‌గా రెవ.బి.జె.దొరస్వామి గారు పాస్టరుగా ఉండినారు. ఆయనను సంప్రదించాను. ఆ రోజులలో ఇంగ్లీషు వారు చాలా మంది పనిచేసేవారు. స్మిత్ మిస్సమ్మకు నన్నుగూర్చి సిఫారసు చేసినాడు. స్మిత్ మిస్సమ్మగారు క్లౌ మెమోరియల్ హాస్పిటల్‌కు ఒంగోలుకు సిఫారసు చేసినది. అప్పటికే ఆ సం॥ సీట్స్ అన్నీ పూర్తి అయినవి. తర్వాతి సంవత్సరంకు ఇస్తామని అన్నారు. ఆ తర్వాత ఒక సం॥ అంతయు 1రూ. కూలిపని చేయుచూ కుటుంబానికి సహాయపడేవాడ్ని. 1959సం॥ డా॥ యస్. పురుషోత్తం రెడ్డిగారు, వారిభార్య డా॥ఫ్లావియాగారు ఇద్దరూ సి.యమ్.హాస్పిటల్ డాక్టర్స్‌గా పనిచేయుచుండిరి. వారి ద్వారా సి.యమ్.హాస్పిటల్‌లో ఒంగోల్‌లో మేల్ నర్స్‌గా ట్రైనింగ్ చదువుటకు ఆర్డర్స్ పంపినారు. దేవునికి వందనములు.

ఒంగోలులో చేరిన తర్వాత నాజీవితము ధన్యమైనది. ఇంగ్లీషు వారి మధ్య ఉండడం, వారి అడుగు జాడలలో నివసించడం జీవితమునకు సంతృప్తిని కలిగించింది. అపుడు డా॥ఈటెన్ దొరగారు ఇద్దరు. నర్సింగ్ లెక్చరర్‌గా మిస్ బ్రూస్, అడ్మినిస్ట్రేటర్‌గా శ్రీ ఫిష్ దొరగారు పనిచేయుచుండిరి. కొంతకాలం ఇంగ్లీషు సరిగారాక కొంతవరకు ఇబ్బందులు వచ్చినవి. కానీ తర్వాత వారితో అలవాటు పడినాను. డా॥ఈటెన్ దొరగారు చాలా గొప్ప

సేవ చేయగలిగిరి. తర్వాత డా॥బ్రాసిలుడ్ దొరగారు వచ్చినారు. ఆయన అడ్మినిస్ట్రేషన్ చెప్పాలంటే పేపరులో చెప్పలేను. చాలా విలువైన సేవలు అందించారు ఆ ఆస్పత్రికి. ఆయన నేర్పిన క్రమశిక్షణతో ఈనాడు నేను 73సం॥ల వయస్సులో కూడా ఇన్‌షర్ట్ చేయనిదే బయటికి పోలేను. డ్రస్సు వేయునపుడల్లా ఆయన జ్ఞాపకము వస్తాడు. ఆ రోజుల్లో ఇంగ్లీషువారు చేసిన సేవల ద్వారా సి.యమ్. హాస్పిటల్ చాలా ప్రసిద్ధిలోనికి వచ్చినది. హాస్పిటల్ ద్వారా ఎంతో మంది రోగులు బాగుపడినారు. ఎంతోమంది నర్సులు తయారయినారు. వారు వారి దేశము పోయిన తర్వాత ఆస్పత్రి భవిష్యత్ తగ్గుతూ వచ్చినది. ఈనాడు ఏమీలేదు.

1965సం॥ జనవరి 6వతేదీ విక్టోరియా ఓడలో అరేబియా సముద్రములో 7రోజులు ప్రయాణం చేసి బాహ్‌రైన్ అనే ద్వీపముకు చేరినారు. అప్పటిలో మా అక్క కూతురు హేమలతమ్మను వివాహమాడినాను. నేను బాహ్‌రైన్ పోవు సమయములో నా భార్య హేమలత 9నెలల గర్భవతి. కుటుంబ పరిస్థితులను బట్టి గర్భవతిని వదలిపోవ లసివచ్చినది. అజ్ఞానములో నున్న నన్ను నడిపించు నా నావా అను పాటతో నా తండ్రి యెహోవా నా చెయ్యి పట్టుకొని నడిపించివాడు. 29సం॥లు బాహ్‌రైన్ గవర్నమెంట్ ఆస్పత్రిలో మేల్ నర్స్‌గా పనిచేసినాను. నా పనిని వారు గుర్తించి ఒక గోల్డ్‌మెడల్ కూడా ఇచ్చినారు. ఇది దేవుని చేత అందుకున్న బహుమతని తలంచాను. 1970 బాహ్‌రైన్‌లో ఒక తెలుగు క్రైస్తవ సంఘము స్థాపించి చివరి వరకు కార్యదర్శిగా పనిచేసినాను. 11మందితో మొదలు పెట్టిన సంఘము మేము 1992లో వచ్చునప్పటికి దాదాపు 300 మంది మన తెలుగువారు హాజరైయుండిరి.

1995లో ఒంగోలు నుండి నెల్లూరు ప్రయాణము చేయుచుండగా మా బస్సు పెద్ద యాక్సిడెంటు అవగా 11మంది అక్కడికక్కడే చనిపోయినారు. దేవుడు నన్ను తప్పించి రెండవజన్మ ఇచ్చినాడు. దా.కీ.91:14లో అతడు నన్ను ప్రేమించుచున్నాడు గనుక నేనుఅతనిని తప్పించెదను. నాకు దేవుడు రెండవజన్మ ఇస్తూ 35సం॥లు రోగులకు సేవ చేయడం సంతృప్తి పడక దేవుడు నాతో ఇంకా సేవ చేయించుకోవాలి అని నన్ను బ్రతికించినాడు. అందును బట్టి దేవునికి ఏమి అర్పించాలని తలంచి పులివెందులలో ఒక యమ్.పి. హెచ్.డబ్ల్యూ.(యఫ్.) నర్సు ట్రెయినింగ్ మొదలుపెట్టి ఇప్పటికి 370మంది బీద ఆడపడుచులకు విద్య ఇచ్చినాను. నా విద్యార్థినిలు 115మంది గవర్నమెంటులో పనిచేయుచున్నారు. ఒక ప్రక్క దేవుని సేవచేయుచున్నాను. నాకు ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు. ఎక్కడో కూలిపని చేయుచున్న నన్ను దేవుడు ఇంత స్థితికి తెచ్చినందుకు ఆయనకు వందనములు చెల్లించుచున్నాను.


ఇట్లు
సి. హెచ్. మనోవా,
నర్సింగ్ స్కూల్ ప్రిన్సిపాల్,
పులివెందుల,
కడప.


---

**17వ పేజి తరువాయి భాగం**

కొన్నాను. మీరెన్ని పుస్తకాలు వ్రాశారు అన్నాడు. మూడు- అన్నారు సామ్యేలు. రకానికి 30 పుస్తకాలు మాకు విశాఖపట్నం పంపించండి ప్రస్తుతానికి అడ్వాన్సుగ ఈ డబ్బులు ఉంచండి అని రెండువందలు ఇచ్చాడు. పుస్తకాలు విశాఖపట్నం పంపిన పది రోజులకు విజయానందం గారు ఫోనుచేసి – మీ పుస్తకాలు మా సంఘస్తులందరు చదివారు. మిమ్మలను చూడాలంటున్నారు కనుక దయవుంచి రేపు ఆదివారం చంద్రనగర్ గోపాలపట్నంలోని మాచర్చిలో వాక్యము చెప్పాల్సింది అని వ్రాశాడు. ఆదివారం ఉదయం "సింహచలం" స్టేషన్‌లో బండి ఆగంగానే సామ్యేలు ప్లాటుఫారం మీద దిగి ఎదురుగా నిల్చున్న వ్యక్తిని "చంద్రనగర్" ఎటువైపునండి అన్నాను.

**(సశేషం)**

# ఆదాముకు - యేసుక్రీస్తుకు గల తేడాలు

ఆలూరి నిర్మలా మాత్యూస్, ఒంగోలు

| ఆదాము | యేసుక్రీస్తు |
|---|---|
| 1. మంటి నుండి దేవునిచే సృజింపబడెను. | 1. పరిశుద్ధాత్మ ద్వారా పుట్టెను. |
| 2. తల్లిదండ్రులు లేరు. | 2. తల్లిదండ్రులు కలరు. |
| 3. భార్య కలదు. | 3. భార్య లేదు. |
| 4. శోధనలో పడకమునుపు సృష్టి పవిత్రంగా ఉన్నది. | 4. సాతాను శోధనకు మునుపు సృష్టి అపవిత్రముగా ఉన్నది. |
| 5. సాతాను శోధనకు లొంగెను. (నేత్రాశ, శరీరాశ, జీవపు డంబము) | 5. శోధనకు లొంగక జయించెను. |
| 6. 930సం॥లు బ్రతికెను. | 6. 33 1/2 సం॥లు భూమిపై జీవించెను |
| 7. వృద్ధాప్యమునందు మరణించెను. | 7. యౌవ్వనకాలమందు మరణించెను. |
| 8. మరణించి సమాధి చేయబడెను. | 8. మరణించి సమాధిచేయబడి మూడవ దినమందు తిరిగి లేచెను. |
| 9. దేవుని ఆజ్ఞకంటే సాతాను మాటకి ప్రాధాన్యత నిచ్చెను. | 9. సాతాను మాటకు లొంగక దేవుని వాక్యమను ఖడ్గముతో సాతానుని జయించెను. |
| 10. తాను చేసిన పాపమునకై శిక్షను పొందెను. | 10. మన పాపముల నిమిత్తము తాను శిక్షను అనుభవించెను. |
| 11. ఆదాము ద్వారా లోకములోనికి పాపము, మరణము ప్రవేశించెను. | 11. యేసుక్రీస్తు ద్వారా మనము నీతిమంతులముగా తీర్చబడి నిత్యజీవమునకు వారసులమైతిమి. |



## గొప్ప ఆహ్వానము



**ప్రతినెల రెండవ శుక్రవారము రాత్రి 10 గంటల నుండి ఉదయం 4 గంటల వరకు**

## సంపూర్ణ రాత్రి ప్రార్థన జరుగును.

**స్థలము :** యు.సి.యల్.ఐ. చర్చి, బాప్టిస్ట్ ప్రేయర్ హాల్ దగ్గర,
ప్రార్థన కొండ (ఒంగోలు కొండ), కొండమిట్ట, ఒంగోలు - 523 001

**మీ వ్యక్తిగత, కుటుంబ అవసరతల కొరకు, అన్ని సమస్యల కొరకు ప్రార్థనలు**

# సువార్తలలోని యేసు కథ

ఇప్పుడు యేసు ప్రయాణం యోరూషలేము వైపు. ఇంతకాలం తన శిష్యులతో చెపుతున్న ప్రయాణం అదే యోరూషలేమునకు ఆఖరి ప్రయాణం.

దేవుని యొక్క అద్భుతప్రణాళిక మానవ కుటుంబము. ఫిలిప్పు నతనయేలు వైపు చూస్తూ- దంపతుల యొక్క ప్రేమచిహ్నము చెరగని ముద్ర పసిపిల్లలు –ఈ బిడ్డల మీద ప్రభువుకు ఎంత వాత్సల్యత అన్నాడు.

కాని పసిబిడ్డల భావిజీవితమునకైన ఆశీర్వాదముల కొరకు వారిని దేవుని యొద్దకు నడిపించేవారు చాలా తక్కువ గదా! అన్నాడు ఫిలిప్పు. చిన్నవారిలో ఒకనినైనను తృణీకరించకుండా చూచుకొనుడి. వీరి దూతలు పరలోక మందున్న నాతండ్రి ముఖమును ఎల్లప్పుడు పరలోక మందు చూచుచుందురు. అని పేతురుగారింట తనతో చెప్పాడు గదా! అన్నాడు నతనయేలు. మరలా ఫిలిప్పు దగ్గరగా వచ్చి యెషయా ఏమన్నాడు చెప్పు? అన్నాడు సంతోషంగా.

తన బాహువుతో గొఱ్ఱెపిల్లలను కూర్చి రొమ్మున ఆనించుకుని మోయును – పాలిచ్చు వాటిని ఆయన మెల్లగా నడిపించును అదేగదా! అన్నాడు.

యేసుప్రభువు ఎరికో సమీపమున ఉన్న మరొక గ్రామములో ప్రవేశించగానే జనసమూహము మరలా గుంపుగా ఆయన వెంట నడుస్తున్నారు. గ్రామము చావడి వద్దకు వస్తుండగా ఓ యవ్వనస్తుడు గబగబ ప్రభువు దగ్గరకు వస్తున్నాడు. అతను చాలా పలుకుబడిగల అధికారివలె ఉన్నాడు. అతన్ని చూడగానే జనం అతనికి దారి ఇచ్చారు. ప్రభువు అతనిని చూచి ముందుకు సాగిపోతున్నాడు. ప్రభువు తనను చూసి ఆగి నిలుస్తాడని అనుకొన్నాడు. కాని ప్రభువు ఇదేమీ గమనించనట్లుగా సాగిపోయాడు. ఈ సమయము తప్పితే మరలా మరొక సమయము లేదని గ్రహించిన ఆ యవ్వనుడు పరుగిడుతూ యేసు వద్దకు వచ్చి ఆయన ముందు మోకరించాడు. ప్రభువు అతని భుజము మీద చేయి వేశాడు. అతను లేచి --- మంచిబోధకుడా నేను నిత్యజీవము పొందాలంటే ఏమిచెయ్యాలి? అని అడిగాడు. నేను మంచివాణ్ణి అని ఎందుకు అంటున్నావు? దేవుడు తప్ప ఎవరూ మంచివారు కారు అని – అతని ముఖంలోకి చూస్తూ మోషే ఆజ్ఞలు నీకు తెలుసుగా – హత్యచేయరాదు – వ్యభిచారం చేయరాదు – దొంగతనం చేయరాదు. దొంగసాక్ష్యం చెప్పరాదు. మోసం చేయరాదు. నీ తల్లి దండ్రులను గౌరవించు అన్నాడు.

అతడు అయ్యా! నా చిన్నతనము నుండి నేను వీటిని పాటిస్తున్నాను. యేసు అతని వైపు చూచాడు. అతనిపై యేసుకు అభిమానం కలిగింది. అతనితో నీవు ఇంకొకటి చెయ్యాలి. వెళ్ళి నీ దగ్గరున్నవన్నీ అమ్మేసి పేదలకివ్వు. అప్పుడు పరలోకంలో సంపద లభిస్తుంది. ఆ తర్వాత నన్ను వెంబడించు అన్నారు.

ఇది విన్నాక ఆ వచ్చిన వ్యక్తి ముఖం చిన్న బోయింది. అతని దగ్గర చాలా ధనముండుటవల్ల దుఃఖంతో అక్కడనుండి వెళ్లిపోయాడు.

యేసు చుట్టూ చూసి – తన శిష్యులతో – ధనమున్నవాడు పరలోకంలోకి ప్రవేశించడం చాలా కష్టం అన్నాడు. శిష్యులు ఆయన మాటలకు చాలా ఆశ్చర్య పోయారు. యేసు మళ్ళీ శిష్యులారా! ధనవంతుడు దేవుని రాజ్యంలో ప్రవేశించడంకన్నా ఒంటె సూదిరంధ్రం ద్వారా వెళ్ళటం సులభం అని అన్నాడు.

ఇది విని శిష్యులు ఇంకా ఎక్కువ ఆశ్చర్యపో యారు. అలాగైతే ఎవరికి రక్షణ లభిస్తుంది అంటూ పరస్పరం మాట్లాడుకుంటున్నారు. యేసు వాళ్ళ వైపు చూచి మానవులకు ఇది అసాధ్యమైన పని. కాని దేవునికి అన్నీ సాధ్యమే! అని అన్నాడు.

(సశేషం)

# ప్రయాణంలో ఓ మజిలి

శ్రీమతి నలందా సాల్మన్‌రాజుగారు కేరళలోని చాలకుడిలోని డివైన్ సెంటర్‌కు వెళ్ళుటకు ఆర్థికసహాయము చేశారు. నేను నాభార్య కేరళవెళ్ళి వచ్చిన తర్వాత మురంగనూరులోని డివైన్ సెంటర్ విషయం మా పాఠకులకు అందించాము.

2009 ఆగష్టులో హైదరాబాదు వెళ్ళినప్పుడు శ్రీమతి నలందాగారు తెలుగు క్రైస్తవ శ్రీ సభ పునాధులు అనే చిన్న పుస్తకం ఇచ్చారు.

అనంతపురంలోని - కృష్ణాపురం అనే గ్రామములో సంజీవనాథస్వామీ 1700లో సంవత్సరం అంటే ఇప్పటికి 300 సంవత్సరాల క్రితం యేసుప్రభువు నామమహిమార్ధము చేసిన సేవను పరిశీలించమని అక్కడికి వెళ్ళాటానికి ఆర్థిక సహాయంచేసారు.

కృష్ణాపురం అనంతపురం జిల్లాలో చాలచిన్న గ్రామము. అటు అనంతపురంలో అయినా ఇటు కదిరిలో అయినా ప్రజలకు కృష్ణాపురములో సంజీవనాధాస్వామీ వారి మఠము గురించి తెలుసును కాని అసలు వెళ్ళటానికి త్రొవ సరిగాతెలియదు.

నేను ఆదివారం ఉదయం 3 గంటలకు నెల్లూరు, తిరుపతి – మదనపల్లి మీదుగా కదిరికి వచ్చాను. కదిరిలో ఒక బ్యాంక్‌లో మేనేజరుగాఉద్యోగం చేస్తున్న తుమ్మలమన్యం భగవాన్‌దాసుగారి ఇంటికి వెళ్ళాను వీరు ఉద్యోగము చేస్తూనే ఓ క్రైస్తవ మాసపత్రికను నడిపించారు. తన భార్య హేమలత గారితో కలసి దేవుని వాక్యము ప్రకటించుట ద్వారా ఒక సంఘము స్థాపించి సంఘకాపరిగా కూడా ఉన్నారు.

తరువాత కదిరి గ్రామములో ఉన్న డినామినేషనల్ చర్చస్ వారిని కలుపుకొని ప్రతినెల ఒక సంఘములో కూటము నడిపిస్తున్నారు.

వారి సలహా మేరకు కదిరిలోని సైదాపురంలో ఉన్న రోమాన్ కాథలిక్ వారిచర్చి కొరకు ఉదయం అయిదు గంటలకు వెదకటము ప్రారంభించాను. అతి పురాతనమయిన ఓ రేకులపాకయే చర్చి - సైమన్ అనే 30సంవత్సరముల ఫాదర్ ఇద్దరుముగ్గురు పిల్లలతో అక్కడ నివశించుచున్నారు. రోమాన్ కాథలిక్ వారు మూడు సంవత్సరములకు ఒకసారి ఫాదర్స్‌ని బదిలీచేస్తుంటారు. అందువలన కడపనుండి క్రొత్తగా కదిరివచ్చిన ఫాదర్ సైమన్ ఏటువంటి సమాచారము ఇవ్వలేకపోయాడు.

నిరాశ చెందిన నేను మనసులో ప్రార్ధనచేసుకుంటూ మెయిన్‌రోడ్డు మీదకు వస్తున్నాను. ఇంకా పూర్తిగా తెల్లవార లేదు. రోడ్డు మలుపులో నిలబెట్టిన రాతిపలక మీద దేవుని వాక్యము వ్రాయబడియున్నది. అందువలన అక్కడ నిలచి – అయ్యా ఇక్కడ ఎవరైన క్రైస్తవులు ఉన్నారా అని అడిగాను దగ్గరలో ఓ ఇల్లు చూపించారు.

సాల్మన్ రాజుగారు ఫారెస్టు డిపారుమెంటులో పనిచేసి రిటైరైనారు. వారి భార్య జయమ్మగారు టి.వీ లో దేవునివాక్యము వింటున్నారు. ఎంతో ఆదరించి కృష్ణాపురం వెళ్ళవలసిన మార్గము అంతా వివరించి పంపించారు.

కదిరిలో అనంతపురం బస్సు ఎక్కి ముప్పాతిక గంటప్రయాణం చేసి "ముదిగుబ్బ"లో బస్ దిగాను ఆటోలో వెళ్దామనుకున్నాను. గంట చూచిన ఒక ఆటోకూడ కదలలేదు. చివరికి బస్ వచ్చింది. 7కీ.మీ. మెయిన్ రోడ్డులో ప్రయాణం తర్వాత కృష్ణాపురం క్రాస్ వద్ద ప్రక్కకు తిరిగి మెటల్ రోడ్డుమీద ఆరుకీలోమీటర్లు ప్రయాణం చేసాను నాప్రక్కన కూర్చున్న "కుళ్ళాయిరెడ్డి" గారు మఠము కాడికి తీసికొని వెళ్ళాడు.

కృష్ణాపురం చాలచిన్న గ్రామము - 1703 - 2003 అని వ్రాయబడిన పెద్ద సుందరమైన గేటు. వెనుక చక్కని "మఠము" ఉన్నది. కుడిప్రక్కగా ఓ ఆరు పోర్షన్స్ గల ఇల్లు. దాదాపు 15 మంది వృద్ధులు ఆడవారు మొగవారు నా వద్దకు వచ్చారు. వీరందరు స్థానికులయి నప్పటికి ఇక్కడ నివాసము.

లక్ష్మి అనే నడివయస్సురాలు తాళం తీసి రూమ్

ఇచ్చింది. ఫాదర్ ఓ గంటలో వస్తారని చెప్పారు. దాదాపు పదిమంది వృద్ధులు ఎక్కువ మంది నావద్దకు వచ్చారు. ఎవరో దగ్గర చుట్టమును చూచినట్లుగా సంతోషించారు. కాఫీ తెచ్చి ఇచ్చారు. లక్ష్మి బోజనము సిద్ధము చేయసాగింది. అమాయకపు భక్తి – యధార్ధము.

వృద్ధులందరు మూడుకాళ్ళవారే (కఱ్ఱసాయం) నన్ను గుట్టమీదకు మొత్తం కీలోమీటరు రానుపోను – నన్ను నడిపించారు. ఇక్కడ చక్కగా తీర్చిదిద్దబడుచున్న కొండ ప్రేలాడుతున్న యేసును కలిగిన గొప్పశిలువ హృదయాన్ని స్పందించే గొప్పదృశ్యము. అచ్చటనే మోకరించి నన్ను ఇక్కడికి పంపించిన వారికొరకు ప్రార్ధించాను.

గుట్ట (కొండ) మీదనుండి తిరిగివచ్చిన పదినిమిషాలలో ఫాదర్ "సెల్వరాజ్" వచ్చారు. వారితో కూర్చుండినప్పుడు – ఈ చిన్నగ్రామములో సంజీవనాధాస్వామీ, దివ్యనాధాస్వామీ, శౌరినాధాస్వామీ గారల సమాదులకు 300సం॥లని చెప్పారు. సెల్వరాజుస్వామీగారు క్రొత్తగా ఇక్కడికి వచ్చిరని ఇంతకుముందు జోజిరెడ్డిగారు ఇక్కడ ఫాదర్‌గా ఉండి ఇప్పుడు వినుకొండకు బదిలీ అయ్యారని చెప్పారు.

వారిని వినుకొండలో కలసికొంటే మరికొంత సమాచారము లభిస్తుంది అని చెప్పి జోజిరెడ్డిగారు వ్రాసిన శాంకాజల అనే పుస్తకం ఇచ్చి – చంద ఇచ్చి ప్రార్ధనచేసి పంపించారు.

ప్రభువుకృపవలన కృష్ణాపురంనుండి పులివెందుల మీదుగా (4) నాలుగు బస్సులు 12 గంటలలో ప్రయాణం చేసి ఒంగోలు వచ్చాను.

# సంజీవనాధ స్వామి పుణ్యక్షేత్రం

**శ్రీమతి నలంద సాల్మన్ రాజు**

"మీరువెళ్ళి సకల జాతిజనులకు సువార్తను బోధించుడన్న" యేసుప్రభుని ఆజ్ఞను ఔదలదాల్చి యేసుప్రభుని మరణమునుండి ఆనాటి నుండి ఈనాటి వరకు ఎందరో సువార్తా ప్రచారకుల కర్తవ్యదీక్షా పరాయణ త్వమే నేటి శ్రీసభ. గోధమగింజ భూమిలోపడి నశించిననే తప్ప అది నూరంతలుగా ఫలించదన్న యేసుక్రీస్తు ప్రభుని నర్మ గర్భోక్తుల పర్యవసానమే నేటి శ్రీసభ. "నీవు రాయివి. నీపై నా విశ్వాస సౌధాన్ని నిర్మిస్తానని" ప్రభువు పేతురుతో పల్కిన పసిడి పలుకుల ఫలితమే నేటి శ్రీసభ. అట్టి శ్రీసభ ద్విసహస్రాబ్ధి జూబిలి వేడుకలు నేటి మన రెండవ జాన్‌పాల్ జగద్గురువుల ఆహ్వానం మేరకు రెండువేల సంవత్సరం నాడు ఘనంగా జరుపుకున్నాం. మన కతోలిక విశ్వాసాన్ని ప్రతిష్ట పరచుకున్నాం. క్రీస్తు ప్రేమసందేశాన్ని నేటి ఆధునిక ప్రపంచ దశదశలా వ్యాపింపజేస్తామని మరొక్క మారు కంకణం కట్టుకుని ద్విగుణీకృత ఉత్సాహంతో వెళ్తున్నాం.

ప్రభుని సూక్తులైన "పరిశుద్ధ గ్రంథం" పేతురు ఆధిపత్యంలోని శిష్యపరంపర మరియు సంప్రదాయం, శ్రీసభ చట్టములే ఈ ఆధునిక శ్రీసభ సౌధానికి పటిష్ట పునాధులని మనకు తెలుసు. అలనాటి పన్నెందుమంది శిష్యగణం, పుణ్యస్త్రీలు, పౌలు, ఆదిమ క్రైస్తవ విశ్వాస సంఘాలు శ్రీసభ ఆవిర్భావానికి వ్యాప్తికి మునగడకు ప్రధమ కారణాలు, బలిష్ట పునాధులని కూడ మనకు తెలుసు. పదిహేనువందల సంవత్సరాలు ఒకేమాట ఒకేబాటగా నిలచిన శ్రీసభ. సంస్కరణోద్యమ నేతల ధాటికి పెను తుఫానులో చిక్కుకున్న నావకాగా, తల్లి శ్రీసభ పైగల అవ్యాజానురాగ ప్రేమతో, భక్తిప్రపక్తులతో, విశ్వాసదీక్షతో, ప్రతి సంస్కరణోద్యమాన్ని నడిపి శ్రీసభను ఒడ్డున చేర్చి ప్రతిష్టపరచినది. నూతనంగా కనుగొన్న దేశాలలో క్రైస్తవ ధర్మాన్ని చాటి పలు క్రైస్తవ సంఘాల ఏర్పాటు చేసినది జేసుసభయని. శ్రీసభ చరిత్రలో జేసుసభ స్థానం విశిష్టమని మరపురానిదని చరిత్రకారుల గట్టి నమ్మకం, అలనాటి ఐరోపా వాసుల విశ్వాస జీవితాలకు ఆవలంబనగా నిలచి

విశ్వాస సత్యాలను పండితపామరులకు సహితం సులభ శైలిలో విశదీకరించి, సంక్షేపగ్రంధాలను, నూతనంగా కనుగొనబడ్డ దేశాలతో సత్సంబంధాలు ఏర్పరచుకొని విశ్వాసవ్యాప్తికి గట్టి పునాదులు వేసింది జేసుసభయని. దాని అధినేత ఇగ్నేషియస్ లొయోలా ముఖ్యకారకులని చరిత్ర కారులు అంగీకరించే నగ్నసత్యం. తొలిదశగా మన పవిత్ర భారతదేశంలో తోమాసువారు ఏతెంచి సువార్తా వ్యాప్తి చేసి చక్కని క్రైస్తవ సంగాలను మలబారు ప్రాంతములో ఏర్పరచారు. మన దేశంలో మలిదశ సువార్తా ప్రచారం ఇగ్నేషియస్ గారి అనుంగు శిష్యుడు శౌరివారి, గోవా ఆగమనంతో శుభారంభమైంది. వారి అంకురిత దీక్షతో గోవాపట్టణ పరిసరప్రాంతాలలోను, కేరళ, తమిళనాడు రాష్ట్రంలోను లక్షలమంది క్రైస్తవమతాన్ని స్వీకరించారు. శ్రీసభ వ్యాప్తికి శౌరివారు ఎనలేని కృషిని నిలిపి పటిష్ట భారత శ్రీసభను నిర్మించి భారతదేశ అపోస్తులులుగా గణతకెక్కారు.

శౌరివారి మరణానంతరం జేసుసభ గురువుల సువార్తా వ్యాప్తి అనతికాలంలోనే భారతదేశ నలుమూలలా వ్యాపించింది. కేరళలో మలబారు మిషన్‌ను, తమిళనాడులో మధురై మిషన్‌ను స్థాపించి పలువురు సువార్తీకులు క్రీస్తు భగవానుని ప్రేమ సందేశాన్ని మన దేశవాసులకు చాటి చెప్పారు. అట్టిగొప్ప చారిత్రక ప్రాధాన్యతను సంతరించుకున్న ఈ జేసుసభయే మన తెలుగు క్రైస్తవులకు విశ్వాస వరాన్ని అందజేసిందన్న సత్యం తెలిసింది మనలో చాలా తక్కువ మందికనే చెప్పాలి. మనక్రైస్తవ గృహాలలో ఇన్నయ్య, ఇన్నమ్మ, ఇన్నారెడ్డి, ఇగ్నేషియస్, శౌరయ్య, శౌరమ్మ, శౌరీలమ్మ, శౌరెడ్డి, ఇన్యాసిశౌరి, శౌరి ఇన్నయ్య, ఫ్రాన్సీస్ శౌరి, గోవాశౌరి, జ్ఞాన ప్రకాశం, జ్ఞానమ్మ అను పేర్లు లేని గృహముండదేమో! దీనికంతటికి కారణం మనకు క్రైస్తవ ధర్మాన్ని బోధించి, జ్ఞానస్నానమిచ్చి చక్కని తెలుగు శ్రీసభను నెలకొల్పినది జేసుసభయేనని మనం తెలుసుకున్నప్పుడు మనకు ఒకింత ఆశ్చర్యం కలుగక తప్పదు.

ఈ తెలుగు నేలలో క్రైస్తవవిశ్వస బీజాలను తొలుదొల్త నాటింది జేసుసభకు చెందిన కర్నాటిక్ మిషన్ గురువులు . 1699 లో ఫ్రాన్స్ జేసుసభ గురువులు పాండిచ్చేరిని ప్రధాన పట్టణంగా చేసుకొని కర్నాటిక్ మిషన్‌ను స్థాపించారు. ప్రారంభంలో తమిళ, కన్నడ మరియు తెలుగు వారి మధ్య పనిచేసినప్పటికి తదుపరి తమ సువార్తా సేవలను తెలుగు వారికే పరిమితం చేశారు. వారి సువార్తా పరిచర్యా ఫలితాలు అనాటి భారతదేశ వాసులందరికి అందాలని. సువార్తా భోద అగ్ర వర్ణాల వారగు బ్రాహ్మణుల నుండే ప్రారంభం కావాలని అప్పుడే ఆ శ్రీసభ నాలుగు కాలాల పాటు మన్నుతుందని, కొందరి గురువుల భావన. ఈ భావనతో మదురై మిషన్‌లోని రాబర్ట్ డినొబిలి స్వాములవారు విదేశీయ సంస్కృతిని, భాషను విడనాడి తమిళ, తెలుగు, సంస్కృత భాషలను క్షుణంగా అభ్యసించి భారతదేశ వేదాలలోని సారమెరిగి దానికి తగ్గట్టుగా కాషాయవస్త్రములను ధరించి బ్రాహ్మణ సన్యాసుల వలె ఒంటిపూట భోజనం చేస్తూ క్రైస్తవమతాన్ని ఎంతో మంది బ్రాహ్మణులకు, రాజవంశీయులకు భోధించారు. వారిని క్రైస్తవులుగా చేసారు. ఈ కర్నాటిక్ మిషన్ జేసుసభ గురువులు కూడా రాబర్ట్ డినొబిలి వందలోనే వేదవ్యాప్తి చేయ సంకల్పించుకొని కాషాయ వస్త్రములను ధరించి హిందూ సన్యాసులవలె జీవించుచు మతబోద చేశారు.

తొలుదొల్త వీరు 1699 సంవత్సరం నుండి ఉత్తర ఆర్కాటు ప్రాంతంలోను, చిన బళ్ళాపురంలోను, ఆ తరువాత పుంగనూరు, వెంకటగిరిలలో క్రైస్తవ మతాన్ని భోధించారు. మొట్టమొదటి తెలుగు క్రైస్తవులు దుప్పట్లు నేసే కురబ కులానికి చెందిన వారిని తెలియుచున్నది. కాలక్రమేణా వారు హిందువులుగా మారినప్పటికి, వారి సంతతి వెంకటగిరి సమీపంలోని అరుగుండలో ఇప్పటికి క్రైస్తవ పేర్లతోనే పిలువ బడుచున్నారు. 1702లో ఫొంటేన్ స్వామి పుంగనూరు రాజుగారితో సత్సంబంధాలేర్పచుకొని వారి సైన్యములో కొందరికి, వెలమ కులమునకు చెందిన ఒకస్త్రీకి ఆమె నలుగురి సంతానానికి జ్ఞానస్నానమిచ్చారు.

లెగాక్ (సంజీవనాధ స్వామి) స్వాములవారు

మొట్టమొదట కొంతకాలం మధురై మిషన్‌లో శిష్యరీకం చేసి కర్నాటిక్ మిషనుకు వచ్చారు. వారు దేవనపల్లె (మైసూరు మేత్రాసనము) నుండి 1714లో వ్రాసిన లేఖ ననుసరించి, 1712లో లెగాక్ స్వాములవారు దేవమాత మోక్షారోహణ పండుగనాడు కృష్ణాపురంలో ఇరవై మందికి జ్ఞానస్నాన మిచ్చారని వారి లేఖలో వ్రాసుకున్నారు. అక్కడే ఒక మంచి దేవాలయాన్ని కూడా నిర్మించారు. ఆ కాలంలోనే సాలె తొగటీల పూర్వీకుడైన రంగప్ప కూడా జ్ఞానస్నానాన్ని పుచ్చుకున్నాడు. భీమిశెట్టి రంగప్ప సాలెతొగట కులస్థులకు క్రైస్తవ పితామహుడు. రంగప్ప 1712లో జ్ఞానస్నానం స్వీకరించారు. రంగప్ప ఆదిలో సత్యాన్వేషియై పలువురు గురువులు, సాధువుల చుట్టూ తిరిగాడు. క్రైస్తవ ధర్మమే నిజ ధర్మమని నమ్మి దానిని మనసారా విశ్వసించాడు. అతన్ని అనుసరించి వారి కుటుంబ సభ్యులు, పలువురు బంధువులు జ్ఞానస్నానం పొందారు. రంగప్ప బంధువర్గ తదనంతరం గుంటూరు జిల్లాలోని కొండ్రముట్ల ఫిరంగిపురం గ్రామాలకు, అటుపిమ్మట కొందరు నల్గొండ జిల్లాకు వలస వెళ్ళారు. పిమ్మట ఆంధ్రక్రైస్తవ చరిత్రలోనే విశిష్టస్థానాన్ని ఏర్పరచుకున్న యెల్నాటిరెడ్ల క్రైస్తవ మతావలంబన జరిగింది. అంతేకాక ఈ రెడ్ల మతావలంబన మిగతా కులాలకు కూడ విస్తరించింది. ఈ రెడ్ల మతావలంబనలో ఒక్క 'తుమ్మా' వారి ఇంటిపేరు ప్రధానంగా ప్రస్తావించ బడింది. ఆ తరువాత పెద్దారికట్లలో పొన్నపాటి రెడ్ల పేరు కూడా వినవచ్చింది.

లెగాక్ స్వాములవారు పాండిచేరి గవర్నరుకు 1718లో వ్రాసిన లేఖలో ఈ రెడ్ల మతావలంబన గురించి విపులంగా వ్రాసారు. "ఓ పెద్ద క్రామాధికారి యగు ఒక రెడ్డి"(తుమ్మా హనుమంతరెడ్డి) మతావలంబన గురించి మీకు వివరంగా వ్రాయకుండ ఉండలేక పోతున్నాను. రెండేళ్ళుగా ఈ రెడ్డి ఒక నయంకాని వ్యాధితో బాధ పడుచున్నాడు. అతడు ధనవంతుడైనందున ఎంతో డబ్బుఖర్చు పెట్టాడు. అయినా గాని ఆ వ్యాధి తగ్గు ముఖంపట్టలేదు. మామూలు హైందవ ఆచారంప్రకారం దేవుళ్ళకోపాన్ని శాంతింప జేయుటానికి పూజలు పునస్కారాలు చేయమని, ముఖ్యంగా దానధర్మలు చేయమని బ్రాహ్మణులు చెప్పారు. ఈ చికిత్సకు, దుబారా ఖర్చులకు రెడ్డి విసిగివేసాడు. ఇట్టి కష్టకాలంలో బాధలన్నీ సమసిపోయి మరణించటానికి గాను విషాన్నివ్వమని కూడా ఆడిగాడు.

ఈ కాలంలో ఒక క్రైస్తవుడు ఏదో పనిమీద ఆ ఊరు వచ్చి ఉండటం మూలాన అతనికి నిజదేవ శక్తి గురించి చెప్పాడు. ఆరెడ్డి ఈ నూతన మతంగురించి, ఈ తెల్లసన్యాసి (లెగాక్) గురించి ప్రశ్నించి తెలిసికొని ఆ క్రైస్తవునితో అనేక పర్యాయములు మాట్లాడి స్థిర నిర్ణయం తీసుకొని క్రైస్తవ విశ్వాసం గురించి తనకు ఇంకను చెప్పమని, అంతేగాక తనకు ఈ విశ్వాసంలో తోడ్పడటానికి ఎవరినైనా బోధకున్ని పంపమని అడిగాడు. అప్పుడా క్రైస్తవుడు ధర్మవరంలో ఒక ఉపదేశియున్నాడని చెప్పాడు. వెంటనే అతని చిన్న తమ్ముడు కొండప్ప అక్కడకు పోయి ఆ ఉపదేశిని తీసుకొనిరావటానికి నిశ్చయించుకున్నాడు. అతనెప్పుడు ఇంట్లో జరిగే పూజలకూ తంతులకూ బద్ధ వ్యతిరేకి, దీనిమూలంగా ఇంట్లో చాలా తగాదాలు జరిగేవి.

ఈ కొండప్ప ధర్మవరానికి (మద్దిగుబ్బకు 22 మైళ్ళదూరం) పోయి ఉపదేశిని తనతో తమ గ్రామానికి రమ్మని అర్థించాడు. ఈ ఉపదేశి ఆ రెడ్డిగారి ప్రాంతంలో చిన్న కారణాన్నే ఒకని చేతిని, చెవిని నరికివేసారని తెలిసికొని అక్కడకు వెళ్ళడానికి జంకి, తాను రాలేనని అనేక కుంటిసాకులు చెప్పాడు. కాని కొండప్ప అతనిని వదలి పెట్టక చివరకు అతనిని ఈ కార్యానికి ఒప్పించ గలిగాడు. ఎవరూ చూడకుండ ఎలాగోలా గ్రామంలో ప్రవేశించారు. ఆ ఉపదేశి ఎక్కడ ఏ ఆపదొచ్చి మీదబడు తుందన్న భయంతో బితుకు బితుకుమంటూ మూడు రోజులు కూడా ఆ గ్రామంలో గడపలేదు. ఉపదేశి వెళ్ళిన తరువాత కొన్ని రోజులకు ఈ రెడ్డికి క్రైస్తవ విశ్వాసంలో ఇంకను బోధింపబడవలెనన్న ఆసక్తి, ఆతురత ఎంతో ఎక్కువ కాగా కొండప్ప ఆ ఉపదేశిని మరలా తీసుకొని

**(సశేషం)**

# వరద బాధితులను ఆదుకొన్న బాప్టిస్ట్ మిషన్ హోమ్

కందుకూరు : కర్నూలు పరిసర ప్రాంతాలలో వరదల వలన నష్టపోయిన బాధితులను బాప్టిస్ట్ హోమ్ మిషన్ వారు మరియు కందుకూరు డివిజన్ పాస్టర్స్ పెలోషిప్ వారు సంయుక్తంగా తమ వితరణతో సుమారు 1400 కుటుంబాలను ఆదుకొన్నారు.

వివరాలలోనికి వెళితే కందుకూరు పట్టణంలో ప్రాముఖ్యమైన సేవా పరిచర్యలలో ముందుండే బాప్టిస్ట్ హోమ్ మిషన్ వారు సుమారు 7 లక్షల విలువ చేసే సహాయాన్ని కర్నూలు పరిసర ప్రాంతాలైన - గేలిగేరి, వడ్డిగేరి, కొత్తపేట, ఆత్మకూరు, తెలుగు గంగ ప్రాంతాలు.....గణేష్ నగర్, చిలిమళ్ళ, జడ్డువారిపల్లె, పోతలపాడు, మొదలైన ప్రాంతాలలో కోల్స్ సెంటినరి బాప్టిస్ట్ చర్చ్(కర్నూలు), బ్రదరన్ చర్చస్, గురుకుల పాఠశాల వారి సహకారంతో వరదభాదితులకు సహాయం చేశారు.

ఒక్కొక్క కుటుంబానికి 6 కేజీల బియ్యం, వంటపాత్ర, ప్లేటు, గ్లాసు, రెండుచీరలు, ఒక ప్యాంటు, ఒక జత పిల్లల దుస్తులు 200గ్రా ప్రియపచ్చడి, బిస్కెట్లు మరియు నీళ్ళు మొ॥నవి అందించారు.

ఈ కార్యక్రమానికి రెవ.డా॥ పులుకూరి విక్టర్ అబ్రహాంగారు నాయకత్వం వహించారు. వీరికి శ్రీ పాటిబండ్ల సామ్యేల్‌గారు(ట్రెజరర్ జెడిబియమ్,కందుకూరు),పాస్టర్ ఎఫ్రా బెరాకా చర్చి(కందుకూరు మండల ప్రెసిడెంట్), పాస్టర్ సైమన్ బాబు (శింగరాయకొండ), పాస్టర్ తిమోతి(పొన్నలూరు మండల ప్రెసిడెంట్), పాస్టర్ సుభాష్ (గుడ్లూరు మండల ప్రెసిడెంట్), పాస్టర్ పి.సామ్యేల్ (వలేటివారిపాలెం మండల ప్రెసిడెంట్), పాస్టర్ బాలసుందర్(కందుకూరు సెక్రటరి), పాస్టర్ సాధు యోసేపు, పాస్టర్ సైమన్, పాస్టర్ సుందర్, పాస్టర్ జాషువ, పాస్టర్ యేసుదాసు(లింగసముద్రం), పాస్టర్ శ్రీను, పాస్టర్ ఐజక్ డేవిడ్ మెర్సి మిషన్ ట్రస్ట్ మేనేజర్ మొ॥వారు ఈ సహాయ కార్యక్రమాలలో పాల్గొన్నారు.

# ఇరాన్‌లో శుక్రవారం చర్చిల్లో ఆరాధనలు రద్దు

అక్టోబర్ 30, ఇరాన్ : ఇరాన్‌లోని సెంట్రల్ అసెంబ్లీస్ ఆఫ్ గాడ్ చర్చ్ నడిపె శుక్రవారపు (ఇరాన్ పబ్లిక్ హాలిడె) ఆరాధనలు రద్దు చేసుకోవలసిందిగా ఇరాన్ సమాచార మంత్రిత్వ శాఖ ఆజ్ఞను జారీచేసింది.

గడచిన కొద్దిసంవత్సరాలలో ఇరాన్ ప్రభుత్వం ఒక్కొక్క చర్చిని మూయించుకుంటూ రావడం ఆందోళన కలిగించె విషయమని రెవ. సూరిక్ అభిప్రాయపడ్డారు.

2008 లో కూడా అస్సీరియన్ పెంటికోస్టల్ చర్చ్ ఆఫ్ షహ్‌రార అనె చర్చిని శుక్రవారం ఆరాధనలు మానుకోవలసిందిగా ఆజ్ఞను జారీచేసింది.

ఇలా ఎందుకు చేస్తున్నారో అధికారులు మాత్రం సమాధానం ఇవ్వనప్పటికి - ప్రస్తుతం ఇరాన్‌లోని క్రైస్తవులపై మీడియా, వెబ్ సైట్ దాడులు తీవ్రమవడంతో వీటిని ఆధారం చేసుకొని క్రైస్తవులు ఆరాదనలల్లో పాల్గోనకుండా ఆడ్డుకోవడమే ఇరాన్ గవర్నమెంటువారి కుట్రగా ఇరాన్ క్రైస్తవులు అభిప్రాయపడ్తున్నారు.

# North East West South వార్తలు

## కర్ణాటక లో ఆగని దాడులు

నవంబర్ 17 ,కర్ణాటక : కర్ణాటక రాష్ట్రం రాజధానియైన బెంగుళూరు మహాపట్టణం - మరొక ఆటవిక మతమౌఢ్యానికి సాక్షిగా నిలిచింది.

వివరాలను పరిశీలిస్తే నవంబర్ 17 మంగళవారం నాడు కర్ణాటకలోని హుమనబాద్ లోని బెయేర్‌షెబ చర్చ్ ఆఫ్ గాడ్ ప్రార్ధన మందిరముపై హైందవ ఛాందసవాదులు దాడులు చేసినట్లు తెలియవస్తుంది. వారు వివిధ మారణాయుధాలతో సుమారు తెల్లవారు జామున 3గం॥ల ప్రాంతంలో చర్చిపై దాడిచేసి లోపల వస్తువులను ధ్వంసం చేసినట్లు తెలియవస్తుంది.

దీని విషయమై చర్చి ఫాదర్ చంద్రప్ప దేవదాస్ పోలీసువారికి ఫిర్యాదు చేశారు.

నవంబర్ 12 వ తేదీన షిమోగలో కూడా ఒక చర్చిపై విహెచ్‌పి కార్యకర్తలు దాడి చేసినట్లు తెలియవచ్చింది.

## చత్తీస్‌ఘడ్ లో క్రైస్తవులపై దాడులు

నవంబర్ 15 , చత్తీస్‌ఘడ్ : రాష్ట్రంలోని బస్తర్ జిల్లా కొండగావ్ తాలూకా లోని పుకగిరోల గ్రామంలోని పాస్టర్ అంజన్ కుమార్ నీతమ్ (35) అతని భార్య సోనమ్(30) మరి కొంతమంది విశ్వాసులపై భజరంగ్‌దళ్ మరియు శివసేన కార్యకర్తలుగా అనుమానిస్తున్నవారు దాడి చేసినట్లు తెలియవచ్చింది.

వివరాలలోనికి వెళితే సుమారు 50మంది మతతీవ్రవాదులు ప్రశాంతంగా జరుగుతున్న ప్రార్ధన సమావేశంపై దాడి చేసి బలవంతపు మతమార్పిడులు చేస్తున్నారని స్థానికుడైన దాన్‌షు (34) అనే విశ్వాసిని తీవ్రంగా గాయపరచి ఆపై పాస్టర్ గారిని అతని భార్యపై దాడి చేసినట్లు తెలియవచ్చింది.

పాస్టర్‌గారి ఒక సం॥ వయస్సున్న చిన్న బిడ్డను మతతీవ్రవాదులు విసరివేసి పశువులకంటె హీనంగా ప్రవర్తించినట్లు తెలియవచ్చింది.

ఈ దాడికి అషుతోష్ పాండె - భజరంగ్‌దళ్ సెక్రటరి నాయకత్వం వహించినట్లు తెలియవచ్చింది. దాడికి పాల్పడినవారు క్రైస్తవులమీదె కొండగావ్ పోలీస్ స్టేషన్‌లో కేసులు బనాయించినట్లు తెలియవచ్చింది.

గాయపడినవారు కొండగావ్‌లోని ఆర్ యన్ టి హాస్పటల్ లో చికిత్స పొందుకున్నారు.